ప్రజాశక్తి

శనివారం 10 మే 2025 | 8 పేజీలు





గుంటూరు | పల్నాడు

పెద్దల వృథా-పేదలకు వ్యథ

గుంటూరులో భారీగా తాగునీటి దుర్వినియోగం - నగరపాలకసంస్థ అధికారుల ప్రేక్షక పాత్ర

కాలనీలకు అరకొరగా నీటి సరఫరాపై సర్వత్రా విమర్శలు



గుజ్జనగుండ్లలో ట్యాంకుల వద్ద నీరు పట్టుకుంటున్న పేదవాడ మహిళ (ఫైల్)



ఇన్నర్ రింగురోడ్డులోని ఒకపేద వాడలో ట్యాంకర్ ద్వారా సరఫరా అవుతున్న నీటిని డ్రమ్ముల్లో పట్టుకుంటున్న మహిళలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో వేకువజామున రెండు నుంచి నాలుగు గంటల మధ్యలో నీటి సరఫరాచేయడం వల్ల ప్రజలు నీటి కోసం నిద్రహారాలు లేకుండా జాగారం చేయాల్సి ఉంది. నీటి సరఫరాలో హెతుబద్ధత లోపించింది. మునిసిపల్ నీటితో ధనికులు కార్లు శుభ్రం చేసుకుంటున్నారు. రోడ్లు కడుగుతారు. స్విమ్మింగ్ పూల్స్‌కు వినియోగిస్తున్నారు. కానీ పేదలు నివశించే ప్రాంతాల్లో మాత్రం నీటి సరఫరా సరిగా ఉండదు. ప్రధానంగా మురికివాడల్లో అర గంటకూడా రాని పరిస్థితి నెలకొంది. మునిసిపల్ నీరు తాగకుండా మినరల్ వాటర్ ముసుగులో సరఫరా చేసే మినరల్ వాటర్‌ను తాగునీటిగా వినియోగిస్తున్న ధనిక వర్గాలు మునిసిపల్ నీటిని భారీగా దుర్వినియోగం చేస్తున్నారు. ఇలా నీటిని దుర్వినియోగం చేస్తున్న వారిని అరికట్టాల్సిన నగర.పాలకసంస్థ అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. గుంటూరు నగరంలోని పలు కాలనీల్లో ఇప్పటికి రోజుకు గంట కూడా నీరు రాని పరిస్థితి నెలకొంది. పేదలు నివశించే ప్రాంతాల్లో లీకేజీల నీటి వృథా పేరుతో పబ్లిక్ కుళాయిలను దశల వారీగా తొలగించారు. బోర్లు కూడా మూసేశారు. కొత్త బోర్లు వేయడం లేదు. లీకేజిల పేరుతో పబ్లిక్ కుళాయిలను తొలగించిన అధికారులు ధనిక వర్గాలు చేస్తున్న నీటిని యథేశ్చగా దుర్వినియోగం చేస్తున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మునిసిపల్ నీటితోనే అన్ని వసరాలు తీర్చు కోవాల్సిన పరిస్థితి పేద వర్గాలకు ఏర్పడింది. అయితే ధనిక వర్గాలకు మాత్రం ఇళ్లలో బోర్లుఉంటున్నాయి. తాగడానికి క్యాన్ వాటర్‌ను కొంటున్నారు. కానీ మునిసిపల్ నీటిని మాత్రం ఇతర అవసరాలకు వినియోగిస్తూ దుర్వినియోగానికి పాల్పడుతున్నారని సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి.

తాగునీటిని తాగటానికి వినియోగించని ధనిక వర్గాలకు రెండు మూడు కనెక్షన్లు కూడా ఉంటున్నాయి. వారికి నేరుగా మెయిన్ లైన్లు, రిజర్వాయర్ల నుంచి అధిక సామర్థ్యం కలిగిన కనెక్షన్లు ఇస్తున్నారు. కానీ పేదలకు మాత్రం ఐదారు కుటుంబాలకు కలిపి ఒకే కనెక్షన్లు ఉంటుంది. వారంతా నీటి కోసం గంటల తరబడి వేచి ఉండి బిందెలతో కొట్టుకోవాల్సిన పరిస్థితులు అద్దె నివాసాల్లో కన్పిస్తున్నాయి. అయితే ధనిక వర్గాలు చేస్తున్న నీటి దుర్వినియోగంపై ఎటువంటి నియంత్రణ లేదు. నగరంలోని శ్రీనివాసరావుతోటలో జ్యోతిర్మయి అపార్టుమెంట్‌కు నిబందనలకు విరుద్ధంగా 8 అంగుళాల వాటర్ పైపును ఏర్పాటు చేశారని వైసిపి సభ్యులు ఆరోపించారు. ఇందువల్ల 10 డివిజన్లలో నీటి సమస్య ఏర్పడుతుందని వారు ఆరోపించారు. గుంటూరులోని పలు అపార్టుమెంట్స్‌లో విఐపిలు ఎక్కువగా నివశిస్తుండటం వల్ల వారికి ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పేద వర్గాలు నివశించే ప్రాంతాలకు నీటి సరఫరా జరగడం లేదని మరో వైపు ప్రజా ప్రతినిధులు అధికారులపై దుమెత్తిపోస్తున్నారు. అలాగే గుంటూరు నగర పాలక సంస్థలో విలీనం అయిన 10 గ్రామాల్లో ఇప్పటికీ తాగునీటి ఎద్దడి కొనసాగుతోంది. నగరంలో సగటున ఒక్కొ మనిషికి 135 లీటర్ల నీటిని అందిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఎటువంటి ప్రత్యామ్నాయ వనరులు లేకుండా పేదలకు 135 లీటర్ల నీరు కూడా సరిపోవడం లేదని పలువురు కార్పొరేటర్లు, నాయకులు అభిప్రాయ పడుతున్నారు.



వినుకొండ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు హనుమంతరెడ్డి

20న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలపై సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు

కార్మికుల హక్కులు హరించే విధంగా, రైతుల సంక్షేమాన్ని నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బ్రాడీపేటలోని పిఎల్ రావు భవన్‌లో రైతు, కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. వివిధ సంఘాల జిల్లా నాయకులు కంచుమాటి అజయ్, పచ్చల శివాజీ, పాశం రామారావు, ఈమని అప్పారావు, మన్నవ హరిప్రసాద్, దండా లక్ష్మి నారాయణ, మేడా హనుమంతురావు, ఎ.అరుణ్ కుమార్, బి.లక్ష్మణరావు, ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, నాగమల్లేశ్వరరావు, బొట్ల రామకృష్ణ, కంజుల విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తూ, ఆహార పంటలు ఉత్పత్తి చేస్తున్న రైతులను దెబ్బతిసే విధంగా వ్యవసాయాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే చట్టాలను కేంద్రం తీసుకొచ్చిందన్నారు. పంటలకు మద్దతు, గిట్టుబాటు ధరలు రాక రైతులు అప్పుల పాలవుతున్నారని, ఈ క్రమంలో మద్దతు ధరల ▶ 2లో



గుంటూరు సమావేశంలో పాల్గొన్న నాయకులు

కంతేరు ఎంపిటిసి సహా నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-తాడికొండ

తాడికొండ మండలం కంతేరు గ్రామంలో ఎంపిటిసి వలపర్ల కల్పనతోపాటు మరో నలుగురిని పోలీసులు గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత అరెస్టు చేశారు. కంతేరులో ఇటీవల జనసేన కార్యకర్తలకు, వైసిపి కార్యకర్తల మధ్య స్వల్ప వివాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో వైసిపి వారిని జనసేన వారు దూషించారు. దీంతో వైసిపి వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయకుండా కాలయాపన చేశారు. అయితే వైసిపి వారి ఫిర్యాదు అంశాన్ని తెలుసుకున్న జనసేన పోలీసులకు మరో ఫిర్యాదు చేశారు. జనసేన ఫిర్యాదు ఆధారంగా సోషల్ మీడియాలో పోస్టింగ్‌ల పేరుతో ఎంపిటిసి కల్పనతో పాటు వారి బంధువులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. బాధితులకు అండగా ఉంటామని వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా డైమండ్‌బాబు తెలిపారు.

చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత కార్మికులకు ఉచిత కరెంటు అమలకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. గతేడాది ఆగస్టులో చేనేత దినోత్సవం సందర్భంగా.. చేనేత కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత కరెంటు ఇస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులు ఆందోళన చేసిన ఫలితంగా ఈ సంవత్సరం మార్చి 26వ తేదీన జీవో ఇచ్చినా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ అధికారులకు ఎలాంటి జీవో రాలేదని పేర్కొన్నారు. దీనివల్ల దరఖాస్తు చేసుకున్న వారందరికీ అధికారులు ప్రభుత్వ పరంగా తమకు సమాచారం లేదని, అందువలన అమలు చేయలేమని చెబుతున్నారని బాలకృష్ణ తెలిపారు. జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ లేదని, అధికారులకు, మంత్రి సవితకు పలుమార్లు విన్నవించామని పేర్కొన్నారు. మగ్గం నేసే ప్రతి చేనేత కార్మికుడికి అమలు చేయాలని కోరారు.

కొత్తపుల్లారెడ్డి గూడెంలో మారణాయుధాలు స్వాధీనం

ప్రజాశక్తి - వెల్దుర్తి

మండలంలోని కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామంలో పోలీసులు శుక్రవారం నిర్వహించిన కార్డెన్‌సెర్చ్‌లో భారీగా మారణాయుధాలను గుర్తించారు. సమస్యాత్మకమైన ఈ గ్రామంలో తనిఖీలకు ఎస్పీ ఆదేశించగా గురజాల సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల సిబ్బందితో తనిఖీలు చేపట్టామని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. ధ్రువపత్రాల్లేని 30 ద్విచక్ర వాహనాలను, 15 గడ్డ పలుగులు, 15 గొడ్డళ్లు, రెండు రాడ్లు, రెండు బరిసెలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వాహనాలకు సంబంధించి ధ్రువపత్రాలు తెచ్చుకున్నవారికి వాహనాలను తిరిగిస్తామని, లేకుంటే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ సమందర్‌వలి చెప్పారు.

పోలీసుల తనిఖీల్లో దొరికిన మారణాయుధాలు





అన్న క్యాంటిన్‌ను పరిశీలించిన కమిషనర్

క్యూఆర్ కోడ్‌పై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-గుంటూరు

అన్న క్యాంటీన్లలో ప్రజలు తమ అభిప్రాయాలను తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లపై అవగాహన కల్పించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ శుక్రవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటిన్‌ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో అందించే ఆహారంపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలిపేలా క్యూఆర్ కోడ్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సదరు క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజలు ఇస్తున్న అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజల అభిప్రాయాల మేరకు ఇప్పటికే ఆహార సమయంలో మార్పులు కూడా చేయడం జరిగిందని తెలిపారు. అక్షయ పాత్ర సిబ్బంది తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.



అందరికీ అందుబాటులో ఉంటా

తాళ్లపల్లి సర్పంచ్ దేరంగుల కోటేశ్వరరావు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామ సర్పంచిగా శుక్రవారం మాచర్ల మండలం మాజీ జెడ్పిటిసి శే రెడ్డి. గోపిరెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించిన దేరంగుల కోటేశ్వరరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలి అన్న ఉద్దేశంతోనే సర్పంచిగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు గ్రామంలోని అంతర్గత రహదా రహదారుల అభివృద్ధి కషి చేస్తానని రానున్న వర్షాకాలంలో డ్రైనేజ్ సమస్య కు ప్రాధాన్యత ఇస్తానని ఆయన అన్నారు కార్యక్రమంలో రామిశెట్టి సైదారావు కొండా హుస్సేన్ జూకూరి సత్యం, దేరంగుల హనుమంతరావు టిడిపి నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించి, బలోపేతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగవరప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు అధ్యక్షత న ధర్నా నిర్వహించారు. పాండురంగ వరప్రసాదరావు మాట్లాడుతూ గతప్రభుత్వం జీఓ 117 తో ప్రాథమిక పాఠశాలల నుండి 3,4,5 తరగతులను కిలోమీటర్ దూరంలోని సమీప ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా 9లక్షల విద్యార్థులు ప్రైవేటు బాట పట్టారని, 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఏర్పడి, వేలాది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు మిగులుగా తేలారని అన్నారు.ప్రతిపక్షంలో ఉండగా జీఓ 117 రద్దు చేస్తామని నారాలోకేష్ హామీ ఇచ్చారన్నారు. అయితే 3, 4, 5 తరగతుల్ని వెనక్కి తీసుకురాకపోగా అదనంగా కొన్ని పాఠశాలల్లో 1, 2 తరగతులు కూడా కలిపి మరింత గందరగోళం చేస్తున్నారని విమర్శించారు. కేవలం 1,2 తరగతులతో ఫౌండేషన్ పాఠశాలలు ఏర్పాటు సరికాదన్నారు.

అన్ని ప్రాథమిక పాఠశాలలకూ ఇద్దరు ఎస్‌జిటిలను ఇవ్వాలని, తెలుగు, ఆంగ్ల మీడియంలు కొనసాగించాలని, తదితర సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్‌ను వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాలీద్, తదితరులు ప్రసంగించారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం సిఎంను కలిసిన ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ములో పలు సమస్యలు, చేపట్ట వలసిన అభివద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి చర్చించారు. పలు వినతిపత్రాలు సమర్పించారు. వీటిని పరిశీలించిన సిఎం వెంటనే అధికారులకు పంపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరవాత గుంటూరులోని పలు ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని గళ్ళా మాధవి స్పష్టం చేశారు. శుక్రవారం 18వ డివిజన్ శ్రీనివాసరావుపేటలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవి శంకు స్థాపన చేశారు. అనంతరం డివిజన్లో పర్యటించి ప్రజలను అడిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రామనామ క్షేత్రం ఎదురు గతంలో వాకింగ్ ట్రాక్, పార్క్ ఉండేవని, కొంతమంది దానిని ఆక్రమించేసి, కార్ల పార్కింగ్ లాగా ఉపయోగించుకుంటున్నారని స్థానికులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ప్రణాళిక లేకుండా రోడ్డు వేసి, కల్వర్టు నిర్మాణాన్ని వదిలివేశారని, దీని వలన మురుగు నీరు, వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. దీనిని పరిష్కరించటానికి నేడు ఈ పనులను ప్రారంభించామన్నారు. అదేవిధంగా వడ్డెగూడెంలో అనేక అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, మున్సిపల్ కార్పొరేషన్‌కు పంపామని త్వరలోనే వీటికి అనుమతులు వస్తాయన్నారు. అదేవిధంగా నియోజకవర్గములో వేసవి దృష్ట్యా మంచినీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, ఎక్కడ కూడా మంచినీటిలో మురుగు నీరు కలవకుండా చూస్తున్నామని, శివారు ప్రాంతాల్లో ఉన్న కాలనీలకు కూడా మంచి నీరు అందేటట్లు చూస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. కార్పొరేటర్ నిమ్మల రమణ, టీడీపీ డివిజన్ అధ్యక్షులు ఉప్పతల సాంబ శివ రావు, సానం రమేష్,అప్పిశెట్టి రంగ, ఆళ్ల హరి,బుజ్జి, ఇంతియాజ్, నాగేంద్ర, శంకర్ రావు, సాయి తదితరులు పాల్గొన్నారు.



20న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలపై సమ్మె

(మొదటి పేజీ తరువాయి)

చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా లేబర్ కోడ్‌లు కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని, కార్మికులు సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, కార్మికులు ఆధునిక బానిసలుగా మార్చాలని కేంద్రం ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్‌లు రద్దు చేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. రైతులు, కార్మికుల ప్రయోజనాల కోసం జరుగుతున్న సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాశక్తి - వినుకొండ

ఈనెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం స్థానిక శివయ్య భవన్‌లో ఏఐటియుసి-సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె సన్నాహకంగా రౌండ్‌టేబుల్ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశానికి ఏఐటియుసి నాయకులు షేక్ కొండ్రముట్ల చిన్న సుభాని అధ్యక్షత వహించగా సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమాంతరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్మికులు దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను నాలుగు కోడ్‌లుగా చేసి హక్కులను హరిస్తున్నారని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేయబూనుకుందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు మారుతి వరప్రసాద్, జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు, రైతుసంఘం నాయకులు ఉలవలపూడి రాము, ఎ.గోపాలరావు, బూదాల శ్రీనివాసరావులు మాట్లాడుతూ కార్మికులతోపాటు రైతులపైనా కేంద్ర ప్రభుత్వం తన కబంధ హస్తాలను చాచిందన్నారు. ఈ విధానాలను రైతులు, కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో వివిధ సంఘాలు, యూనియన్ల నాయకులు బి.వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య, పి.లాల్‌ఖాన్, ఆర్.వందనం, బి.చిన్న, పి.వెంకటేశ్వర్లు, షేక్ కిషోర్, కె.మల్లికార్జునరావు, ఆర్.శ్రీనివాసరావు, షేక్ నాగూర్, ఎస్.అబ్రహం రాజు, ఎస్.సాయిబాబు, పి.ఏసు, దేవమ్మ, కె.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై అవగాహన సంస్థ హర్షం

ప్రజాశక్తి - గుంటూరు

పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం అద్భుతమైన విషయమని, దీన్ని దేశ ప్రజలందరూ హర్షిస్తున్నారని అవగాహన సంస్థ సమావేశం ఆపరేషన్ సిందూర్ ని స్వాగతించింది. శుక్రవారం అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆపరేషన్ సిందూర్ పట్ల హర్షం వెలిబుచ్చుతూ పాల్గొన్న సైనికులను అభినందిస్తూ.. సంస్థ సభ్యులు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి, న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో, పాకిస్తాన్ లోనూ ఉగ్రవాద శిబిరాలను, వాటి మౌలిక సదుపాయాలను దెబ్బతీసే లక్ష్యంతో సాయుధ బలగాలు నిర్వహించిన ఆపరేషన్ దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. ఇరవై ఆరు మంది పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దేశ వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమైన నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల అంగీకారంతో కేంద్రం ఈ ఆపరేషన్ నిర్వహించటం గొప్ప విషయమన్నారు. పాకిస్తాన్ లోని సాధారణ ప్రజానీకానికి, సైన్యానికి ఎటువంటి హాని జరగకుండా దాడి కొనసాగటం మంచి విషయమన్నారు. విద్యావేత్త ఆర్.వి సింగరయ్య మాట్లాడుతూ భారత్ తో పెట్టుకుంటే ఏమవుతుందో జగడాల మారి పాకిస్తాన్ కు, దాని కీలుబొమ్మలైన ఉగ్రమూకలకు ఈ ఆపరేషన్ సిందూర్ తో భారత్ సత్తా తెలిసొచ్చి ఉండాలన్నారు. కంటికి కన్ను సిద్ధాంతం పాటించి గట్టి దెబ్బ తీయాల్సిందేనన్న దేశ ప్రజలకు మన దళాల దాడులు విజయవంతం కావడం స్వాంతన పరుస్తుందనటంలో సందేహం లేదన్నారు. కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, సంస్థ సభ్యులు జనార్ధనరావులు ప్రసంగించారు.



చక్రధర్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ఉద్యోగాలకు ఎంపికైన 20 మంది విద్యార్థులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పట్టణంలోని స్థానిక చక్రధర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో, హైదరాబాద్ దివిస్ లేబరోటరీస్ వారు క్యాంపస్ ఇంటర్వ్యూ శుక్రవారం నిర్వహించారు. ఇంటర్వ్యూకు బీఎస్సీ, ఎమ్మెస్సీ, ఐటిఐ, బీఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు 54 మంది హాజరు కాగా 20 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా దివిస్ హెచ్ఆర్ శివకష్ణ మాట్లాడుతూ ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు త్వరలో పంపిస్తా మన్నారు. భవిష్యత్తులో ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉంటా యన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుర్రి సాయిమార్కొండా రెడ్డి, డైరెక్టర్ ఎం. మహేశ్వర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో, తాళ్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పౌష్టికాహారాన్ని శుక్రవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. గర్భిణీలకు ఆ ఫౌండేషన్ ప్రతి నెల పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తుంది. కార్యక్రమంలో నిర్వా హకులు కృష్ణారావు, ప్రసాదు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణంలో రెండవ శనివారం 33/11 కెవి సబ్ స్టేషన్లు, 11 కెవి. లైన్ల నిర్వహణ పనులు నిమిత్తం మాచర్ల ఎ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మాచర్ల విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి-ఈపూరు

నేడు మండలంలో ఎ ముప్పాళ్ళ,ఈపూరు, కొచ్చర్ల, ఊడిజర్ల విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఎస్ గాంధీ బాబు శుక్రవారం తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం అర్ధ రాత్రి 2 నుండి ఉదయం 9 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించా లని ఆయన కోరారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఎఇ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిడుగురాళ్ళ 220 కెవి సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని పేర్కొన్నారు. మండలంలోని రొంపిచర్ల, వి. రెడ్డి పాలెం, సుబ్బయ్య పాలెం, బుచ్చిపాపన్నపాలెం సబ్ స్టేషన్ల పరిధిలో గల 33 కెవి,11 కెవి లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు మర మ్మతులు చేస్తున్నందున ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారని తెలిపారు. త్రీ ఫేస్ విద్యుత్ శనివారం ఉదయం ఒంటి గంట నుండి 9గంటల వరకు ఇస్తారని పేర్కొన్నారు. మండలంలో రైతులు, వినియోగ దారులు సహకరించాలని కోరారు.

గన్నవరం ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం, గన్నవరం గ్రామంలో శ్రీ సీతా సమేత కోదండరామస్వామి వారి ఆలయంలో ధ్వజస్తంబం పున: ప్రతిష్ఠ కార్యక్రమాలు వారం రోజులు పాటు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శుక్రవారం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామ పెద్దలు బ్రహ్మరెడ్డికి ఘన స్వాగతం పలకగా, వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాడికి గురైన యువకుడు మృతి

ప్రజాశక్తి - విజయపురిసౌత్



చికిత్స పొందుతూ మృతి చెందిన రమేష్

వైసిపి నేతలు గొడ్డలితో దాడి చేయడంతో టీడీపీ కార్యకర్త కోమాలోకి వెళ్లి నాలుగు నెలలుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నాలుగు నెలల కిందట మాచర్ల మండలం పసువేముల గ్రామానికి చెందిన బెజవాడ రమేష్ (28) పై అతని మామ హరిచంద్ర కుటుంబ కలహాల నేపథ్యంలో గొడ్డలితో దాడి చేశాడు. దీనితో బెజవాడ రమేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. రమేష్ కోమాలోకి వెళ్లడంతో అతన్ని విజయవాడ లోని ఓ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. నెలలు గడుస్తున్నా రమేష్ కోమాలో నుంచి బయటకు రాకపోగా చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండటం అతని కుటుంబ సభ్యులను కలచి వేసింది. మనస్తాపం చెందిన రమేశ్ కుటుంబ సభ్యులు గత నెలలో హరిచంద్ర (60)ను హత్య చేశారు. హంతకులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.శుక్రవారం బెజవాడ రమేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | Union Bank of India A Government of India Undertaking

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ శివ కాటన్ ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్: మామిళ్ళపల్లి సాంబశివరావు, డి.నెం: 4-5-26/50, ఫ్లాట్ నెం: బి-4, నరసింహ ఎన్‌క్లేవ్, 2వ క్రాస్, 1వ లైన్, నవభారత్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **2. శ్రీ మామిళ్ళపల్లి సాంబశివరావు,** తండ్రి: ఎం.సుబ్బారావు, డి.నెం.4-5-26/50, ఫ్లాట్ నెం.బి-4, నరసింహ ఎన్‌క్లేవ్, 2వ క్రాస్, 1వ లైన్, నవభారత్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **3. శ్రీమతి మామిళ్ళపల్లి విజయ కుమారి,** భర్త: శ్రీ మామిళ్ళపల్లి సాంబశివ రావు, డి.నెం: 4-5-26/50, ఫ్లాట్ నెం.బి-4, నరసింహ ఎన్‌క్లేవ్, 2వ క్రాస్, 1వ లైన్, నవభారత్ నగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. **4. శ్రీ బండి గోపాల్,** తండ్రి: శ్రీ నరసింహారావు, డి.నెం: 4-21-29, 3వ లైన్, చైతన్యపురి కాలనీ, సాయిబాబా రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ మామిళ్ళపల్లి సాంబశివరావు (మెస్సర్స్ శివ కాటన్ ట్రేడర్స్ మేనేజింగ్ పార్టనర్) & మామిళ్ళపల్లి విజయకుమారి కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.25-05-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.09-04-2025** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయబడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 25-05-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ఐటమ్ నెం-1: గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలం, ప్రత్తిపాడు సబ్‌జిల్లా, కొర్నెపాడు గ్రామం, డి.నెం: 269/3ఏ వద్ద ఉన్న ఖాళీ భూమి విస్తీర్ణం ఎకరా 1.05 సెంట్లు లేదా 0.42 హెక్టర్ల కు **హద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** వాగు (కాలువ), **తూర్పు:** మన్నవ నరసింహరావు గారి భూమి, **పడమర:** చిగురుపాటి సాంబశివరావు గారి భూమి. ఈ హద్దులు మరియు విస్తీర్ణం ఎకరా 1.05 సెంట్లు భూమి మాత్రమే. (మామిళ్ళపల్లి సాంబశివరావు గారి పేరున గల రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1016/2013, తేదీ: 15.03.2013 & రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2461/2013, తేదీ: 12.06.2013) గూగుల్ కోఆర్డినేట్స్: 16.246972, 80.389639.

ఐటమ్ నెం-2: గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలం, ప్రత్తిపాడు సబ్‌జిల్లా, కొర్నెపాడు గ్రామం, డి.నెం.295/సిలో ఖాళీ భూమి ఎకరా 1.30 సెంట్లు మరియు డి.నెం.295/సిలో విస్తీర్ణం ఎకరా 1.26 సెంట్లు రెండు నెంబర్లలో కలిగి ఉన్న ఒకే భూమి ఎకరా 2.56 సెంట్లు లేదా 1.03 హెక్టర్ల విస్తీర్ణంకు **హద్దులు: ఉత్తరం:** గొరిజవోలు రమాదేవి గారి భూమి, **దక్షిణం:** పోనకల శ్యామలాంబ గారి భూమి, **తూర్పు:** ఉప్పుటూరి సాంబశివరావు గారి భూమి, **పడమర:** మన్నవ రేణుకాదేవి గారి భూమి. ఈ హద్దులు మరియు విస్తీర్ణం ఎకరా 2.56 సెంట్ల భూమి మాత్రమే (మామిళ్ళపల్లి సాంబశివరావు గారి పేరున గల రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నెం:1016/2013, తేదీ: 15.03.2013 & రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం: 2461/2013, తేదీ: 12.06.2013). గూగుల్ కోఆర్డినేట్స్: 16.248408, 80.394486.

ఐటమ్ నెం-3: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌జిల్లా, గుంటూరు న్యూ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ఏటుకూరు గ్రామంలో డి.నెం: 4, ప్లాట్ నెం: 4లో 971.83 చ.గ.లు లేదా 812.54 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీగా ఉన్న నివాస పట్టణ భూమికి **హద్దులు: ఉత్తరం:** కారం మిల్ గోడ, **దక్షిణం:** 36 అడుగుల వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం: 6, **పడమర:** ప్లాట్ నెం: 2. ఈ హద్దులు మరియు విస్తీర్ణం 971.83 చ.గ.ల భూమి మాత్రమే (మామిళ్ళపల్లి విజయకుమారి గారి పేరున గల రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 10329/2014, తేదీ: 15.03.2013 & రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం: 2461/2013, తేదీ 12.06.2013). గూగుల్ కోఆర్డినేట్స్: 16.271165, 80.422284

తేది: 06-05-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

12న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - దుర్గి : ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఈనెల 12న మాచర్లలోని వివిఎస్ గార్డెన్‌లో ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు దుర్గి తహశీల్దార్ ఫణీంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 12న జరిగే ప్రజా వేదిక కార్యక్రమం ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మాచర్ల శాసనసభ్యులు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు పాల్గొంటారని అన్నారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఈపూరు : మండల కేంద్రం ఈపూరులో నరసరావుపేట డ్రగ్ ఇన్‌స్పెక్టర్ డి.సునీత శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సెంటర్లో ఉన్న ఓ ప్రైవేటు వైద్యుడి ప్రథమ చికిత్స కేంద్రం, అందులోని మందులను పరిశీలించారు.డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రాకతో సమీపంలోని మెడికల్ షాపులు, ప్రథమ చికిత్స కేంద్రాలు

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001. ఈ-మెయిల్: arb.vijayawada@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170). అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంక్ వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఈ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము నోటీసు ప్రకారం **తేది. 31-03-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.14,43,10,077/-** (అక్షరాలా పద్నాలుగు కోట్ల నలభై మూడు లక్షల పదివేల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.13-06-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 13-06-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత, సహ-దరఖాస్తుదారు మరియు హామీదారు పేరు మరియు చిరునామా:
ఋణగ్రహీత: 1) మెస్సర్స్ సాయి వెంకట రామ ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్. మేనేజింగ్ పార్టనర్: శ్రీ పంగులూరి పెదబాబు, డోర్ నెం.3-165, జి.టి రోడ్డు, ఎడ్లపాడు గ్రామం మరియు మండలం, గుంటూరు-522233. **కో-అప్లికెంట్: 1) శ్రీ పంగులూరి పెదబాబు,** తండ్రి: రామచంద్రయ్య, డి.నెం.3-460/1, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు-522616. **2) శ్రీ పంగులూరి సుబ్బారావు,** తండ్రి: కోటయ్య, డి.నెం.1-730, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు-522616. **3. శ్రీ పోపూరి అప్పారావు,** తండ్రి: వెంకట సుబ్బయ్య, డి.నెం.7-41, ఎన్.టి.ఆర్ సెంటర్ దగ్గర, ప్రభుత్వ ఆసుపత్రి బజార్, ఎడ్లపాడు, గుంటూరు-522233. **హామీదారు: 1. శ్రీమతి మాదినేని ఉదయ లక్ష్మి,** భర్త: లింగయ్య చౌదరి, డి.నెం.3-460/1, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు-522616. **2. శ్రీమతి పంగులూరి స్వప్న కుమారి,** భర్త: పెదబాబు, డి.నెం. 3-460/1, పండరీపురం, 9వ లైన్, చిలకలూరిపేట, గుంటూరు-522616. **3. శ్రీమతి పదర్తి పద్మలత,** భర్త: ప్రసాద్, డి.నెం.9-225, జాకీర్ హుస్సేన్ వీధి, నెహ్రూ నగర్, కృష్ణ మహల్ సెంటర్, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు-522616. **4. శ్రీమతి దావులూరి సుధా రాణి,** భర్త: శ్రీహరి బాబు, డి.నెం. 4ఈ2, గణపతి లేఅవుట్, కృష్ణమ్మాళ్ వీధి నెం.1, కుప్పకోనన్‌పుదూర్, కోయంబత్తూర్, తమిళనాడు-641038.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: పార్ట్-1: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఎడ్లపాడు గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం.374/ఏ1 లో ఎకరా 1.38 సెంట్ల గ్రామీణ పారిశ్రామిక భూమి మరియు భవనం శ్రీ పోపూరి అప్పారావు గారి పేరున కలదు. హద్దులు **తూర్పు:** ఎన్.ఎస్.పి బోదే కాలువ, **దక్షిణం:** మద్దుల సాంబశివరావు తదితరుల భూమి, **పడమర:** కాకుమాను సుబ్బారావు తదితరుల భూమి, **ఉత్తరం:** నూతలపాటి సుబ్బారావు తదితరుల భూమి. **పార్ట్-2:** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఎడ్లపాడు గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం.374/బి, 374/సి లో ఎకరా 0.66 సెంట్ల గ్రామీణ పారిశ్రామిక భూమి మరియు భవనం శ్రీ పంగులూరి పెదబాబు గారి పేరున కలదు. హద్దులు **తూర్పు:** జి.టి రోడ్ మార్జిన్, **దక్షిణం:** పంగులూరి రామచంద్రయ్య భూమి, **పడమర:** పంగులూరి రామచంద్రయ్య భూమి, **ఉత్తరం:** పోపూరి అప్పారావు భూమి. **పార్ట్-3:** నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఎడ్లపాడు గ్రామపంచాయితీ & గ్రామం, డి.నెం.374/డి1, 374/ఈ (రీ సర్వే.నెం.374/ఈ1), 374/డి1, 372, 373/2, 374/డి (రీ సర్వే.నెం.374/డి1) లో విస్తీర్ణం ఎకరా 1.85 1/2 సెంట్ల గ్రామీణ పారిశ్రామిక భూమి మరియు ఏసిసి రూఫ్ గోడౌన్స్ శ్రీ పంగులూరి రామచంద్రయ్య గారి పేరున కలదు. తదనంతరం శ్రీ పంగులూరి రామచంద్రయ్య మరియు ఆయన భార్య శ్రీమతి పంగులూరి ఈశ్వరమ్మ మరణంతో వారి చట్టరిత్యా వారసులు (1.శ్రీ పంగులూరి పెదబాబు వారి కుమారుడిగా, మరియు 2. శ్రీమతి మాదినేని ఉదయ లక్ష్మి, భర్త: లింగయ్య చౌదరి, 3.శ్రీమతి పదర్తి పద్మలత, భర్త: ప్రసాద్, 4.శ్రీమతి దావులూరి సుధా రాణి, భర్త: శ్రీహరి బాబు వారి కుమార్తెలుగా) యజమానులుగా మారారు మరియు వారికి కట్టుబడి ఉన్నారు: హద్దులు **తూర్పు:** గ్రాండ్ ట్రంక్ రోడ్ పరిమితి, **దక్షిణం:** మాడం ఆంజనేయులుకు చెందిన భూమి, **పడమర:** రెమిశెట్టి సుబ్బారావుకు చెందిన భూమి, **ఉత్తరం:** పంగులూరి పెదబాబుకు చెందిన భూమి. గూగుల్ కోఆర్డినేట్స్: 16.174638, 80.231713

రిజర్వు ధర (రూ.) : రూ. 4,18,00,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 42,00,000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 4,20,000/-

ఆస్తి-2: చిలకలూరి పేట మున్సిపల్ పరిధి, చిలకలూరి పేట, పురుషోత్తపట్నం గ్రామం, బ్లాక్ నెం.3, డి.నెం.131/జి, దగ్గరి డోర్.నెం.3-460 లో ఎకరా 0-11 సెంట్లు లేదా 532 చ.గ.లు లేదా 448 చ.మీ.ల నివాస భూమి మరియు ఆర్.సి.సి రూఫ్ గ్రౌండ్ & మొదటి అంతస్తు నివాస భవనం శ్రీ పంగులూరి పెదబాబు, తండ్రి: రామచంద్రయ్య మరియు భార్య శ్రీమతి పంగులూరి స్వప్న కుమారి గారి పేరున కలదు. హద్దులు: **తూర్పు:** గడగొట్టు వెంకట సుబ్బయ్య ఆస్తి-81 1/2 లింకులు, **దక్షిణం:** పెరవల్లి సాంబయ్య ఆస్తి-135 లింకులు, **పడమర:** సర్కారు బజార్-81-1/2 లింకులు, **ఉత్తరం:** సంగిశెట్టి బసవయ్య ఆస్తి-135 లింకులు. గూగుల్ కోఆర్డినేట్స్: 16.096291, 80.162093

రిజర్వు ధర (రూ.) : రూ. 1,77,00,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 17,70,000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 1,77,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు మొబైల్ నెం.9025349714, మెయిల్ ఐడి: arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది: 07-05-2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

విడదల రజిని బంధువులు మా స్థలం ఆక్రమించారు

ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి, న్యాయం చేయాలని అధికారుల్ని ఆదేశించిన ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయంలో శుక్ర వారం ప్రత్తిపాటి పుల్లారావు కూటమి నేతలతో కలిసి ప్రజా వేదిక నిర్వహించారు. వివిధ సమస్య లపై ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆ దేశించారు. ఈక్రమంలో పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలోని సాయిబాబా గుడి వద్ద తమకున్న 10సెంట్ల స్థలాన్ని విడదల రజనీ బంధువులు ఆక్రమించారని, సమస్య పరిష్కరించి తమకు న్యాయం చేయాలంటూ స్థల యజమానులు తెలిపారు. బాధి తులతో మాట్లాడి వారికి వెంటనే న్యాయం చేయాలని, ఆక్రమణదారులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. తమ గ్రామంలో నిర్మించే నూతన దేవాలయాలకు ప్రభుత్వం నుంచి సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నిధులు అందించాలని తిమ్మాపురం గ్రామస్తులు ప్రత్తిపాటిని అభ్యర్థించారు. దేవాలయాల నిర్మాణంతో పాటు, గ్రామాభివృద్ధిలో గ్రామస్తులు అంతా ఒకేమాటపై ఉండి పని చేయాలని ప్రత్తి పాటి వారికి సూచించారు. మద్దినగర్ వాసులు నీటిసరఫరాలో ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ని ఆదేశించారు. కొన్ని వార్డుల్లో బోర్లు వేయాలని ప్రజలు కోరారని, బోర్ల ఏర్పాటుపై మున్సిపల్ సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు. రెవెన్యూ సంబంధిత భూసమస్యల్ని త్వరితగతిన పరిష్కరించాలని, అవసరమైతే లోతుగా విచారణ జరిపి, అర్హులైన వారికి న్యాయం చేయాలన్నారు. త్వరలోనే ప్రభుత్వం కొత్త పింఛన్లు విడుదల చేయనుందన్నారు. వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి వేసవి దుక్కులపై రైతులకు అవగాహన కల్పించి, నీటి వసతి ఉన్న భూముల్లో అపరాలు, కూరగాయల సాగుని ప్రోత్సహించాలన్నారు. కార్య క్రమంలో పట్టణ సిఐ రమేష్ జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, గంగా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

బాల్యవివాహాలు వలన కలిగే అనర్థాలపై కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. కిషోర్ వికాస కార్యక్రమంలో బాగంగా సత్తెనపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సత్తెనపల్లి 20వార్డు అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ బాలికలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని అనారోగ్య సమస్యలు వస్తాయని వివరిం చారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల, అంగన్వాడీ కార్యకర్త బుడగాల నాగేంద్రం కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

గొడవర్రులో రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - చేబ్రోలు

శుక్రవారం మండలంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గొడవర్రు గ్రామంలో గుర్తించి పట్టుకున్నారు. ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం లోడ్ చేసుకుని వెళుతున్న ఆటోను స్థానికుల సమాచారంతో చేబ్రోలు పోలీసులు అడ్డుకున్నారు. రేషన్ బియ్యంతో ఉన్న ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవరును అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యం ఎక్కడివి, ఎక్కడికి తరలిస్తున్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, శిరిపురం గ్రామ కాపురస్థులైన గుంటుపల్లి ఆంజనేయులు గారి కుమారుడు గుంటుపల్లి పాండురంగ విఠల్ గారి వలన సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నాక్లయింటు తల్లిదండ్రులు ఆంజనేయులు-పుల్లమ్మ గార్లు ది: 27-02-1985న విక్రయ దస్తావేజు నెం:1049/1985 సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసు ద్వారా సంక్రమింపబడిన శిరిపురం గ్రామ సర్వేనెం: 303-బి, డోర్ నెం: 5-65 మరియు 5 బ్లాక్ లో తూర్పు : కొమ్మూరి వెంకటేశ్వర్లు గారి ఇల్లు హద్దు అ॥19.6లు, దక్షిణం : అ॥ 6.0లు బజారు హద్దు కొంత, గుంటుపల్లి పిచ్చయ్య వగైరాల స్థలం, ఇల్లు హద్దు అ॥ 40.6లు, పడమర : వెలివోలు అప్పయ్య వగైరాలు స్థలం అ॥15.0లు, ఉత్తరం : నలమోతు సుబ్బారావుకు ఖాళీ స్థలం హద్దు అ॥30.0లు తిరిగి తూర్పు : నలమోతు చల్లమ్మ గారి స్థలం హద్దు అ॥ 4.3లు తిరిగి ఉత్తరం : సాదినేడి చల్లమ్మ స్థలం హద్దు అ॥ 10.6లు ఈ హద్దుల మధ్య చ.గ.81లు గా గల విక్రయ ఓరిజినల్ దస్తావేజును నాక్లయింటు సత్తెనపల్లి ఎమ్.ఆర్.ఓ. ఆఫీసు సెంటర్లో ఫోటోస్టాట్ తీసుకొను నిమిత్తం ది:03-05-2025న రాగా సదరు దస్తావేజు పోయినది. ఎంత వెతికిననూ దొరకలేదు. కావున సదరు పై తెల్పిన దస్తావేజు ఎవ్వరికైన దొరికనచో ఇవ్వవలసినదిగా కోరడమైనది. మరియు పై తెల్పిన షెడ్యూలు ఆస్థిపై ఎలాంటి అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నచో ఈరోజు నుండి వారం రోజులలోగా తెలియపర్చగలరనిన్నీ, అట్లు లేని యెడల సదరు ఆస్తిని నిర్వివాద ఆస్తిగా పరిగణింపబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఎ.వి. కృష్ణారెడ్డి
అడ్వకేటు & నోటరీ

సత్తెనపల్లి,
తేది:07-05-2025. సెల్ : **9885964597.**

12న నియోజకవర్గ స్థాయిలో గ్రీవెన్సు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ప్రతి సోమవారం మండల స్థాయిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ సోమవారం నియోజకస్థాయిలో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. 12వ తేదీ సోమవారం ఉదయం గం.10.00ల నుండి మధ్యాహ్నం గం.2:00 ల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము మాచర్ల పట్టణంలోని వి.వి.ఎన్ గార్డెన్ నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు, కలెక్టరు, జాయింటు కలెక్టరు, జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని చెప్పారు. కావున సమస్యలు ఉన్నవారు ఈయొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియపరిచారు.

70 ఎకరాల్లో రూ.7 కోట్లతో ఎంఎస్ఎంఇ పార్కు



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

- శంకుస్థాపన చేసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు
- వినుకొండ, బొల్లాపల్లిలో కెజిబివిలకు హాస్టళ్ల నిర్మాణం

ప్రజాశక్తి - వినుకొండ

అన్ని ప్రాంతాల్లో సమానాభివృద్ధి, ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యం దిశగా ప్రతి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఎంఎస్ఎంఇల పార్కులు ఏర్పాటు చేస్తోందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఐదేళ్లలో 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న హామీ మేరకే చర్యలు చేపట్టామన్నారు. బొల్లాపల్లిలో 70 ఎకరాల్లో రూ.7 కోట్లతో ఎంఎస్ఎంఇ పార్కుకు ఎంపీ, ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుతో వేలాదిమందికి ఉపాధి కల్పించవచ్చని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు, రాయితీలు ఇస్తున్నారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు విద్యుత్ సహా పలు విభాగాల్లో మహిళలకు ప్రత్యేక రాయితీలు, అదనపు ప్రోత్సాహకాలు ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. స్థానికంగా చదువుకున్న యువతను ప్రోత్సహించి ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ఎంఎస్ఎంఇ పార్కులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహి ంచేలా చర్యలు చేపట్టామని, వారికి ష్యూరిటీ లేకుండా రూ.కోటి వరకు రాయితీ రుణాలు ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు.

వినుకొండ, బొల్లాపల్లిలో కేజీబీవీ హాస్టళ్లు

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల ఏర్పాటులో రాష్ట్రంలోనే పల్నాడు జిల్లా ఆదర్శంగా నిలుస్తోందని ఎంపీ, ఎమ్మెల్యే అన్నారు. పల్నాడులో 24 వరకు కేజీబీవీలు ఉండటం ఒక రికార్డు అని తెలిపారు. గతంలో పదో తరగతి వరకు ఉండే ఈ విద్యా సంస్థల్లో ఇంటర్ కూడా వచ్చిన తర్వాత ఆదరణ మరింత పెరిగిందని చెప్పారు. వినుకొండ, బొల్లాపల్లిలో కస్తూర్బా గాంధీ బాలికల వసతి భవనాలకు వారు శంకుస్థాపన చేశారు. వినుకొండలో ఎన్ఎస్‌పి స్థలంతో పాటు బొల్లాపల్లిలో రూ.2.50 కోట్ల చొప్పున హాస్టళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్‌లో 70 శాతానికిపైగా మార్కులు వచ్చిన ఎస్టీ బాలికలకు విజ్ఞాన్ విద్యా సంస్థల్లో ఉచితంగా ఉన్నత విద్యకు అవకాశం కల్పిస్తామని ఎంపీ తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వరికపూడిశెల ప్రాజెక్టును తప్పనిసరిగా పూర్తి చేస్తామని, దీనిపై సిఎం సానుకూలంగా ఉన్నారని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంచడానికి అన్ని విధాల ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమాల్లో జిడిసిసి బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

లిఫ్ట్‌లో ఇరుకుపోయిన ఎంపీ, ఎమ్మెల్యే

వినుకొండలోని లాయర్ స్ట్రీట్ లో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన ఎంపీ, ఎమ్మెల్యే, జిడిసిసిబి చైర్మన్ 15 నిమిషాల పాటు లిఫ్ట్‌లో ఇరుకుపోయారు. సామర్థ్యానికి మించి లిఫ్టులో నలుగురు ఎక్కటం వలన లిఫ్ట్ మధ్యలో స్టక్ అయి నిలిచిపోయింది. వెంటనే టెక్నీషియన్‌ను పిలిపించి సమస్యను పరిష్కరించారు.

రాయితీపై దాణా అందజేత

ప్రజాశక్తి-ఈపూరు

రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జీవి ఆంజనేయులు అన్నారు. బొల్లాపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకష్ణదేవరాయలుతో కలిసి బొల్లాపల్లిలో రైతులకు 50 శాతం రాయితీపై పశువుల దాణాను అందించారు. పశుసంవర్ధక శాఖ పల్నాడు జిల్లా అధికారి కె.కాంతారావు,ఈపూరు ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు పి.శ్రీనివాసమూర్తి, పశువైద్యాధికారులు పాల్గొన్నారు.



ఉద్రిక్తల నేపథ్యంలో తనిఖీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దేశ సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్తత దృష్ట్యా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల ప్రకారం పల్నాడు జిల్లాలో గురువారం రాత్రి జిల్లా పోలీసు యంత్రాంగం ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టింది. దూరపు ప్రాంతాలకు రాకపోకలు సాగించే రైళ్లలో తనిఖీలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహనాల తనిఖీలు, లాడ్జీలు, బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో తనిఖీలతోపాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తిస్తున్నారు. ఎస్పీ మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు లేకపోతే వాహనాలను, వాహనం నడిపేవారిని అదుపులోకి తీసుకోవాలన్నారు.ఆధారాలు లేకుండా హోటళ్లలో బస చేస్తున్న వారికి అవకాశం కల్పించవద్దన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా గదులు కేటాయించే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ఇన్‌ఛార్జి చైర్మన్‌గా మధార్ సాహెబ్

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపల్ ఇన్‌ఛార్జి చైర్మన్‌గా 27వ వార్డు కౌన్సిలర్ షేక్ మధార్ సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో ఇప్పటి వరకు ఉన్న ఇన్‌ఛార్జి చైర్మన్ పోలూరి నరసింహారావు రాజీనామాతో వైస్‌చైర్మన్‌గా ఉన్న మధార్ సాహెబ్‌ను ఇన్‌ఛార్జి చైర్మన్‌గా కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. మధార్ సాహెబ్‌ను నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు, అధికారులు, స్నేహితులు, బంధువులు సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ

మైనారిటీల సంక్షేమమే టిడిపి ధ్యేయమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముగ్గురు ముస్లిములను, ముగ్గురు వైశ్యులను మున్సిపల్ చైర్మన్లుగా ఎన్నుకున్న ఘనత టిడిపికి దక్కుతుందని చెప్పారు. ముస్లిముల అభ్యున్నతికి సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, గతంలో రద్దు చేసిన అనేక సంక్షేమ పథకాలను పునరుద్ధరించారని చెప్పారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా మధార్‌ను చైర్మన్ చేస్తానని హామీ ఇచ్చామని గుర్తు చేశారు.

రూ. 9 కోట్ల అప్పుతీర్చి పాలనను గాడిలో పెట్టాం

గత వైసిపి పాలనలో మాచర్ల మున్సిపాలిటీ రూ.12 కోట్ల అప్పుల్లో కూరుకుపోయి, పాలన గాడి తప్పిందని, గడిచిన 10 నెలలో దాదాపు రూ.9 కోట్ల అప్పులు తీర్చి, పాలనను గాడిలో పెట్టామని ఎమ్మెల్యే వివరించారు. ఇంకా రావాల్సిన బకాయిలను తక్షణమే వసూలు చేసి, మిగిలిన అప్పులు కూడా తీర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ఆదాయ వనరులు పెరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. పట్టణ పరిధిలో దాదాపు రూ.3 కోట్లతో పట్టణ రోడ్లను ఆధునీకరిస్తున్నామని, ఇంకా మిగిలిన రోడ్లకు రూ.11 కోట్ల నిధులు అవసరమని తెలిపారు. నగరాన్ని ఆధునీకరించేందుకు అవసరమైన క్లినింగ్ యంత్రాలను కూడా కొనుగోలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, అధికారులు పాల్గొన్నారు.



కూలి ఏ వారానికి ఆ వారమే ఇవ్వాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : ఉపాధి హామీ కూలీల వేతనాలను వెంటనే చెల్లించాలని, కామన్ వర్క్ ఐడీలను రద్దు చేసి, మేట్ల వ్యవస్థను పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు. డిమాండ్ చేశారు. మండలంలోని భృగుబండ, రెంటపాళ్ల గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలను నాయకులు శుక్రవారం పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రవిబాబు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు వారం వారం వేతనాలు ఇవ్వాల్సి ఉండగా ఐదారు వారాలులకు కూడా ఇవ్వడం లేదన్నారు. ఒకే రకమైన పనులను కలిపి ఒకే పని గుర్తింపు నంబర్ గా ఇవ్వటం వలన వివిధ పనుల్లో పనిచేసే కూలీలు ఒకే చోటికి వచ్చి హాజరు వేయించుకోవడం, ఆ సమయంలో ఆన్‌లైన్ హాజరు వేయటానికి సర్వర్ పని చేయకపోవడం వంటి సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ఉమ్మడి పని గుర్తింపులను రద్దుచేసి ప్రతి పనికి గుర్తింపు నంబరు ఇవ్వాలని, మెట్ల వ్యవస్థను పునరుద్ధరించి ఆ వర్క్ ఐడిలలో ఆయా కూలీలకు మేట్లు పని ఇవ్వటం, పని చేయించడం, హాజరు వేయటం కొలతలు వేయించడం చేయించాలని డిమాండ్ చేశారు. ఈ పనులు చేయించినందుకు గాను మేట్లకు ప్రత్యేక పారితోషకం ఇవ్వాలని కోరారు. కూలీలకు మజ్జిగ, తాగునీరు, పలుగు, పారా, వేసవి అలవెన్సులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జె.భగత్, నాయకులు జె.మరియదాసు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఎస్సీలపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి - క్రోసూరు : వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు, విప్పర్ల దళితులపై గతంలో పెట్టిన కేసును కోర్టు కొట్టేసింది. విప్పర్ల గ్రామంలో దళితులకు ఇచ్చిన భూముల్లో 2019లో డంపింగ్ యార్డ్ నిర్మాణాలు చేపడుతుండగా స్థానికులు అభ్యంతరం తెలిపారు. దీంతో తన విధులకు ఆటంకం కలిగిస్తున్నారంటూ అప్పటి పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేయగా జి.రవిబాబుతోపాటు స్థానికులైన చిలకా దేవదాసు, కంభంపాటి పౌలు, చిలక నాగరాజు, చిలక ప్రకాశరావు, చిలకా చిట్టిబాబుపై కేసు నమోదైంది. కేసును విచారించిన సత్తెనపల్లి 1వ అదనపు జూనియర్ న్యాయమూర్తి కేసును శుక్రవారం కొట్టేశారు.



సమ్మె జయప్రదం కోసం సదస్సు



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కార్మికుల శ్రమను దోచి కార్పోరేట్‌లకు లాభాలు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తోందని, ఈ విధానాలకు నిరసనగా ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు, స్కీం వర్కర్లు పాల్గొనాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం కోసం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో శుక్రవారంసదసస్సు నిర్వహించగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డాదేవి అధ్యక్షత వహించారు. ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. లేబర్ కోడ్‌లు అమలు చేస్తే కార్మికులకు తీవ్ర నష్టమని చెప్పారు. యూనియన్‌లను రద్దు చేస్తారని, పోరాడే శక్తి నిర్వీర్యం అవుతుందని, ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారని, కార్మికశాఖ నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. రూ.26 వేలు వేతనం అమలు చేయాలని, ప్రతినెలా 5వ తేదీన జీతాలివ్వాలని కోరారు. డ్రైవర్లకు ప్రమాదకరంగా మారిన రోడ్డు భద్రత రవాణా చట్టం రద్దు చేయాలన్నారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని, సామాజిక భద్రత చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. 8 గంటల పని విధానం సక్రమంగా అమలు కాకపోవడంతో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. మధ్యాహ్న భోజక కార్మికులకు, ఆశా, అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మాధవి, రమణ, కవిత, కమరున్ సుల్తానా, సుమతి, షేక్ సిలార్ మసూద్, సాల్మన్, షేక్ అబ్దుల్ ఖయ్యుమ్, యామిని, నభీ బాజి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మె నేపథ్యాన్ని వివరిస్తూ ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - నకరికల్లు

వ్యవసాయానికి, రైతులకు నష్టం కలిగించే విధానాలకు వ్యతిరేంగా ఈనెల 20న జరిగే సమ్మెలో రైతులు, కౌలురైతులు, కూలీలు పెద్దఎత్తున పాల్గొనాలని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు నకరికల్లులోని సిఐటియు కార్యాలయంలో రైతు, కౌలురైతు సంఘాల సమావేశం ఇ.అప్పిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కొత్త కౌలు రైతుల ముసాయిదా చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులను గుర్తించాలని, వారికి గుర్తింపు కార్డులు, పంట రుణాలు, ఇతర రాయితీలు ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీలో జాబ్ కార్డులు ఉన్న అందరికీ పని కల్పించాలన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఇ.లక్ష్మారెడ్డి కౌలురైతు సంఘం మండల కార్యదర్శి జి.పిచ్చారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జి.వెంకటరమణ, ఐద్వా నాయకులు కుమారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కఅష్ణ డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు. ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరు గ్రామంలో శుక్రవారం సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ పారిశుద్ధ్య కార్మికులను కలిసి మే 20వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి, కార్మికుల మెడకు ఉరితాళ్లను వేసేందుకు పూనుకుందని అన్నారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా, యాజమాన్యానికి అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఆల్ ట్రేడ్ యూనియన్లు దేశవ్యాప్తంగా మే 20 సమ్మె చేస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు అనుకూలంగా అనేక చట్టాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఒకవైపున కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి, దేశవ్యాప్తంగా రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ విధానాలను దేశవ్యాప్తంగా రైతులు మహా ఉద్యమంలా నడిపి, నల్ల చట్టాలను వెనక్కి తీసుకునే విధంగా పోరాటం చేశారన్నారు. మరలా 2025 లో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు కుట్ర పన్నిందని ఆయన ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు కార్మికులు భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ తాడేపల్లి మండల అధ్యక్షులు చొక్కా మరియదాసు, పాతూరు గ్రామ పారిశుద్ధ్య కార్మికులు కనపాల ప్రశాంత్, బండ్ల రవికుమార్, ఇసుకపల్లి నాగరాణి, ప్రాతూరు నాగేశ్వరరావు, బండ్ల హనుమంతు, ప్రాతూరు మరియమ్మ, సిద్దెల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రాతూరులో పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న సిఐటియు తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ



పేదల కోసం పనిచేసిన బండారు ముత్యాలు

ప్రజాశక్తి- తాడేపల్లి

నిత్యం పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకొని వాటి పరిష్కారం కోసం జీవితాంతం కఅషి చేసిన సిపిఎం నాయకులు బండారు ముత్యాలు ధన్యజీవిని సిపిఎం సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాళులర్పించారు. బండారు ముత్యాలు 50 వర్ధంతిసందర్భంగా శుక్రవారం ప్యారి కంపెనీ గేటు సమీపంలో గల ఆయన స్థూపం వద్ద వర్ధంతి సభ నిర్వహించారు. సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ తాడేపల్లి ప్రాంతంలో ముగ్గు రోడ్డు, క్రిస్టియన్ పేట తదితర పేదలు నివసించే ప్రాంతాల్లో పెత్తందారులు దాడులకు వ్యతిరేకంగా పేదలు తరపున నిలబడి పనిచేసిన గొప్ప సిపిఎం నాయకుడు ముత్యాల అని కొన్ని ఆడారు. సత్తెనపల్లి ప్రాంతం నుండి ఇక్కడికి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి సిపిఎం తాడేపల్లి కార్యదర్శిగా పనిచేశారని చెప్పారు. ట్రేడ్ యూనియన్ రంగం విస్తరణ కు విశేష కృషి చేశారని వివరించారు. ఆయనఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే బండారు ముత్యాలకు ఇచ్చే నిజమైన నివాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకర్ రావు, ప్రజానాట్య మండలి రాష్ట్ర గాయకులు ఎ.జగన్, నాయకులు జి.సుబ్బారెడ్డి, కె.బాబురావు, డి.విజయబాబు, కె.మేరీ, డి.వి.భాస్కర్ రెడ్డి, బి.రామారావు, ఎస్.కె. భాష, ఎల్. సత్యం, వి.శాస్త్రి, లక్ష్మయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నేతలు

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి- తాడేపల్లి

ఈనెల 20వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మెను ఉద్యోగులు, కార్మి కులు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, స్కీం వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను శుక్రవారం ప్రకాష్ నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు, సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఏఐటియుసి కంచర్ల కాశయ్య, ఐఎన్‌టియుసి దర్శనపు సామేలు, వైయస్సార్‌టియు ఆర్.శ్రీనివాసరాజు, ఐఎఫ్‌టియు కె.ఆదినారాయణ, ఏఐఎఫ్‌టియు చెన్నయ్య తదితరులు మాట్లాడుతూ పోరాడి సాధించుకుందాం ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బూరుగ వెంకటేశ్వర్లు, కె.స్టీవెన్, బి.సూరి, బి.అంకయ్య, భాష, సతీష్, సంతోషం, కొండయ్య, సుజాత, కె.బాబురావు, ఈ నరసింహారావు, కామాక్షి, నవనీతం, కమల, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరలో జొన్న కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి- తెనాలిరూరల్



ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని కఅష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. పార్టీ ఆదేశాలతో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ఆలపాటి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. వయోవఅద్దులు, విభిన్న ప్రతిభావంతులు, విద్యార్థులు నుంచి అర్జీలు స్వీకరించారు. రైతుల సమస్యలపై 45 వేల టన్నుల జన్న సేకరణకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని చెప్పారు. తెనాలి నియోజకవర్గంలో నాలుగు చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.జొన్న కొనుగోలు విషయంలో అక్రమాలకు పాల్పడితే తగిన చర్యలు తప్పవని, దళారులను నమ్మొద్దని ఆలపాటి హెచ్చరించారు.

క్రైస్తవుల సమాధుల తోటకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - తెనాలి : క్రైస్తవుల సమాధుల తోటకు స్థలం కేటాయిం చాలని కోరుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను క్యాంపు కార్యాలయంలో శుక్రవారం టౌన్ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బిషప్ కత్తెర సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు దైవ సేవకులు కలిశారు. ప్రభుత్వపరంగా క్రైస్తవుల బాప్తిస్మానికి ఆటంకం లేని ఘాట్ ను, సమావేశం మందిరాన్ని ఏర్పాటు చేయాలని మంత్రిని కోరినట్టు సుధీర్ కుమార్ తెలిపారు. ఆయన వెంట రెవరెండ్ డాక్టర్ సర్వోన్నత రావు, డాక్టర్ కృపాదానం, త్యాగరాజు, పాల్గొన్నారు.



సమ్మెను జయప్రదం చేయాలని నోటీసులు అందజేత





మంగళగిరిలో సమ్మె నోటీసులు అందజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు, కొల్లిపరలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్‌కు సమ్మె నోటీస్ అందజేస్తున్న సిఐటియు నాయకులు, పంచాయతి కార్మికులు

ప్రజాశక్తి - మంగళగిరి : ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళగిరి పట్టణంలోని వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు అదేవిధంగా పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థలు, సినిమా హాళ్లు, బ్యాంకులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గని జయప్రదం చేయాలని కోరుతూ వివిధ కార్మిక సంఘాల నాయకులు సమ్మె నోటీసులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వై కమలాకర్, బాలాజీ, ఏఐటీయూసీ నాయకులు చిన్ని సత్యనారాయణ, ఐఎఫ్‌టియు(న్యూ) నాయకులు కొరపాటి కోటేశ్వరరావు, వైయస్సార్ టి యు సి నాయకులు రత్నాకరం శ్రీనివాసరాజు, దేవిరెడ్డి అమరేశ్వర రావు, నక్క నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర : కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ సీనియర్ నాయకులు మొలక శివ సాంబిరెడ్డి ప్రభుత్వ డిమాండ్ చేశారు శుక్రవారం కొల్లిపర పంచాయతీ కార్మికులతో కలిసి మే 20వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ కామినేని లీలావతికి సమ్మె నోటీసు అందజేశారు పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21000 చెల్లించాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని నోటీసులో డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ పంచాయతీ కార్మికులు గోదాసుందర్రావు ఏసు పాదం పిచ్చిగా రమేష్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలోని పి హెచ్ సి ఆఫీసర్ కి మే 20వ తేదీన జరిగే దేశ వ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సమ్మె నోటీసును అందించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు బి . రాజేశ్వరి, ఎం .రూపవతి, వై . నాగేశ్వరి, ప్రసన్న లు పాల్గొన్నారు



ఆత్మకూరులో

నల్లచట్టాలను వెనక్కి తీసుకోవాలి : సీఐటీయు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కార్మిక వర్గ సమరశీల పోరాటాలు, సమ్మెల వల్లనే ఇప్పటివరకు లేబర్ కోడులను అమలు చేయలేకపోయిన కేంద్ర ప్రభుత్వం 2025లో లేబర్ కోడులను అమలు చేసేందుకు సిద్ధమవుతున్న పాలకులు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు, రైతులు, కూలీలకు వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలి సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు రాజధానిలోని ఎర్రబాలెంలో పని విరామ సమయంలో లేబర్ కోడులకు వ్యతిరేకంగా మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు ఈ నిరసనలో రవి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఆదాని ,అంబానీ లాంటి కార్పొరేట్ల మెప్పుకోసమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడలు తీసుకువచ్చి, కార్మికులను బానిసలుగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు మరో ప్రక్క నూతన వ్యవసాయ విధానాల పేరుతో వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించి, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర లేకుండా చేసి, రైతులను అప్పుల సుడిగుండంలోకి నెట్టేందుకు, నడిరోడ్డు పాలు చేసేందుకు పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, కూలీలు 20న జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారని అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను, లేబర్ కోడులను తక్షణం ఉపసంహరించుకోవాలని రవి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.బాబు, ఓ.రామారావు, టి.ఆదిలక్ష్మికే కోటేశ్వరి, ఎం.పార్వతి, ఎన్.దివ్య, ఎస్.కె. సుభాని టి.తిరుమలేష్, అంకమ్మరావు, కొండలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయు డివిజన్ అధ్యక్షులు ఎం.రవి

'గ్రీవెన్స్' లో 23 ఫిర్యాదులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు సి ఆర్ డి ఎ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో అధికారులకు 23 ఫిర్యాదులు అందాయి.భూ వ్యవహారాలకు సంబంధించి 22, సామాజిక సంక్షేమం విభాగానికి ఒక ఫిర్యాదు అందింది. గ్రీవెన్స్ డే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన పలు ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ జి సూర్యసాయి ప్రవీణ్ చంద్ అధికారులను ఆదేశించారు. లంక భూముల సమస్యపై జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.స్వర్ణమేరి, బి.సాయి శ్రీనివాస్ నాయక్, జి.రవీందర్, ఎం.శేషిరెడ్డి, కె.ఎస్.భాగ్యరేఖ, పి.పద్మావతి, జి.భీమారావు, జిఆర్ఎం నోడల్ అధికారి పి.జయశ్రీ, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించాలి : కేసన శంకరరావు

ప్రజాశక్తి - మంగళగిరి

ఎట్టకేలకు కేంద్ర ఎన్‌డిఏ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, ప్రజలందరి నుండి ముఖ్యంగా ఓబీసీల నుండి వచ్చిన ఒత్తిడుల మేరకు తలగ్గి ,ఈ జనగణనతో పాటే సమగ్ర కులగణన జరిపిస్తామనడంతో పాటు,అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షల మేరకు రిజర్వేషన్లు పెంచాలంటే,ప్రధాన అడ్డంకిగా ఉన్న సుప్రీం 50శాతం పరిమితిని తొలగించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కులగణన జరిపిస్తామంటున్న కేంద్రం ఏఏ ప్రాతిపదికల ఆధారంగా జరిపిస్తారో ఇంత వరకు ప్రకటించలేదన్నారు. దేశమంతటా ప్రజలందరి సామాజిక, ఆర్థిక, విద్యాపర, సాంస్కృతిక, వెనుకబాటు తనాలను నిర్ధారించేలా కులగణన జరపాలన్నారు. వివిధ రంగాలలో వెనుకబాటుతనాన్ని అత్యంత శాస్త్రీయంగా నిర్ధారిస్తూ, సమగ్రంగా కులగణన జరపాలని మేము కోరుకుంటున్నామన్నారు.

మురళీ నాయక్ త్యాగాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి : ప్రత్తిపాటి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో జమ్ము కశ్మీర్‌లో భారత జవాన్, తెలుగువాడైన మురళీ నాయక్ మరణించడం విచారకరమని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. సత్యసాయి జిల్లా పెనుగొండ మండలం, కలియా తండాకు చెందిన జవాన్ మురళీ నాయక్ మరణవార్త తీవ్రంగా కలిచి వేసిందని పేర్కొన్నారు. పేద కుటుంబంలో పుట్టి, పట్టుదలతో ఎంతో కష్టపడి భారత సైన్యంలో చేరిన తెలుగుబిడ్డ, చిన్నవయసులోనే భరతమాత రక్షణ కోసం తన ప్రాణాలర్పించి దేశానికే ఆదర్శంగా నిలిచాడని తెలిపారు. పుట్టెడు దుఖంలో ఉన్న మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, తీవ్రసంతాపాన్ని తెలియచేస్తున్నానని పేర్కొన్నారు. మురళీ నాయక్ ధైర్య సాహసాలు, త్యాగాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ప్రజలు, జవాన్లే లక్ష్యంగా జరిపే కాల్పులకు దాయాది దేశమే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించినంత కాలం పాకిస్తాన్ నష్టపోతూనే ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ పాలకులు విధానాలు మార్చుకోకుంటే భారీమూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

బాల్య వివాహాలు చేయడం అనర్థం

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు ఐదవ అంగన్వాడి కేంద్రంలో కిషోరీ వికాసంలో భాగంగా బాల్యవివాహాలు వల్ల నష్టాలు బాల్య వివాహాలను కలిగే అనర్థాలను ఐసిడిఎస్ పెదకూరపాడు సెక్టార్ సూపర్వైజర్ మున్ని వివరించారు. శుక్రవారం బాల్య వివాహాల అనర్థాలు మెహందీ ద్వారా కిషోర్ బాలికల చేతులపై స్లొగన్స్ రాసి ఇంటింటికి బాల్యవివాహాలు చేయవద్దని వినూత్న పద్ధతిలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పెదకూరపాడు సెక్టార్ సూపర్వైజర్ షేక్ మున్నీ, జి ఎం ఎస్ కే సాయి తిరుమల శ్రీలక్ష్మి, విమల, స్రవంతి, ఏఎన్ఎం వరమ్మ , కార్యకర్త స్వప్న, వివో ఏ కల్పన, అంగన్వాడి కార్యకర్తలు సామ్రాజ్యం, బి.వి సామ్రాజ్యం అరుణకుమారి, కుమారి, వెంకటలక్ష్మి, స్రవంతి, కరీమును, గౌసియా, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ప్రజావేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో ప్రజావేదికను నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 140 మంది ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా వేదిక ప్రతి శుక్రవారం టిడిపి కార్యాలయంలో నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే నెల నుండి కొత్త పెన్షన్ రేషన్ కార్డులు, అన్నదాత సుఖీ భవ, తల్లికి వందనం, పేదలకు పక్కాగృహాలు వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. భారతదేశం పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రజలు పోలీసు శాఖకు అన్ని విధాలా సహకరించాలని, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

సేంద్రియ విధానం ద్వారానే రైతులకు మేలు

ప్రజాశక్తి- రెంటచింతల

రైతులు సాగుతో లాభపడి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నదాతల ప్రయోజనా లకు భంగం కలగకుండా సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రెంటచింతలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏడిఏ జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షత జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో నేల పునర్జీవనం చేయవచ్చన్నారు. మోతాదుకు మించి రసాయనాలు వాడితే నేల నిర్జీవంగా మారి దిగుబడులు తగ్గుతాయని రైతులకు సూచించారు. ప్రతి రైతు తమ పొలంలో ఎంతో కొంత విస్తీర్ణంలో చిరుధాన్యాల సాగును చేపట్టాలన్నారు. అనంతరం 22 మంది రైతులకు తైవాన్స్ పేర్లు పంపిణీ చేశారు. వైసీపీ హయాంలో రద్దయిన 90 పథకాలను సీఎం పునరుద్ధరించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సుమంత్ రెడ్డి నాళం పెద్దబాబు బోడపాటి రామకష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి : కమిషనర్



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీహరిబాబు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో పారిశుధ్య నిర్వహణ పనులపై మున్సిపల్ కమిషనర్ పి. శ్రీ హరిబాబు అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. పట్టణంలో మురుగు కాల్వల పారుదల, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకశ్రద్ధ తీసుకో వాలన్నారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి, పరిసరాల పరిశుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణం స్వచ్ఛ చిలకలూరిపేట లక్ష్యంగా పట్టణ శివారు ప్రాంతాల్లో సైతం స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. తీరుమారని అధికారులపై దృష్టి సారించాలని కమిషనర్ శ్రీహరిబాబును కోరారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం అత్యధికంగా నిధులు వెచ్చిస్తున్నా అనుకున్న మేర లక్ష్య సాధనలో ఫలితాలు రావడం లేదని, మున్సిపల్ కౌన్సిలర్లు,పుర ప్రముఖులు నుంచి మౌఖికంగా ఫిర్యాదులు వ్యక్తం చేస్తున్నారని, పారిశుధ్య సిబ్బంది సరిగా పని చేయడం లేదా..? పారిశుధ్య పనుల నిర్వహణ జరుగు తుంది. ఎందుకు మెరుగు అవటం లేదని శానిటరీ ఇనస్పెక్టర్ లపై అస హనం వ్యక్తం చేశారు. పారిశుధ్య కా ర్మికుల హాజరు చూస్తే పూర్తిగా ఉంటుందని విధులు నిర్వహణ అంతంత మాత్రం ఉంటే ఎలాగని ప్రశ్నించారు. పారిశుధ్య పనుల నిర్వహణలో అవ కతవకలకు పాల్పడిన అలక్ష్యంగా ఉన్న తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందన్నారు. పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయి నుండి శానిటేషన్ ఇక్టర్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో శానిటరి ఇన్‌స్పెక్టర్లు రమణ రావు, సునీత, సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీలు వైద్యుల సూచనలు తప్పక పాటించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - అమరావతి

గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్యుల సూచనలు పాటించి బలమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పెదకూర పాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో 50 మంది గర్భిణీలు స్కానింగ్, వివిధ పరీక్షల నిమిత్తం 9వ తేదీ ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు శుక్రవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదగా పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వివిధ గ్రామాల నుండి వచ్చే గర్భిణీలు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండాలనే మంచి ఉద్దేశంతో పౌష్టికాహారాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన జన చైతన్య సమితి నిర్వాహకులు అభినందనీయులన్నారు.గర్భిణీలు డాక్టర్ల సూచనలను పాటిస్తే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, మండల టిడిపి అధ్యక్షులు మల్లాది విష్ణు, కొండ వీటి పాపారావు,మండల టిడిపి నేతలు షేక్ జానీ, తెలుగు రైతు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరావు, జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,గంజిమాల విజయ్ బాబు,షేక్ మస్తాన్‌షరీఫ్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు. జన చైతన్య సమితి నిర్వాహకులు 50 మంది గర్భిణీలకు పెరుగన్నం, గుడ్డు, డ్రైఫ్రూట్స్ లడ్డు, దానిమ్మకాయలు, ద్రాక్ష పళ్ళు, అరటి పళ్ళు, వాటర్ బాటిల్‌ను పంపిణీ చేశారు.

పీఎం సూర్య ఘర్‌తో ఇంటింటికీ సోలార్ వెలుగులు : ఎమ్మెల్యే జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం గురించి అవగాహన కల్పించి వినుకొండ నియోజకవర్గంలో ప్రతి ఇంటినీ సోలార్ వెలుగులతో నింపాలని రాష్ట్ర శాసన సభ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. గ్రామ గ్రామాన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కూటమి పార్టీల కార్యకర్తలు సైతం సూర్య ఘర్ పథకం గురించి అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలన్నారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకుంటే 20 ఏళ్ల వరకూ నిర్వహణ సమస్యలు లేకుండా ఉచితంగా విద్యుత్ పొందవచ్చని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం కేంద్రం నలువైపులా గ్రామాలకు రోడ్ల అభివృద్ధి, 17 గ్రామాలకు సురక్షిత నీరు అందించే పథకం పునరుద్ధరణ, అటవీ ప్రాంతాల్లోని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక వై కన్వెన్షన్ హాలునందు వినుకొండ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జీవి ఆంజ నేయులు, ఎంపీ లావు శ్రీకష్ణ దేవరాయలు, కలెక్టర్ పి.అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, డిఎఫ్ఓ కృష్ణప్రియ, ఆర్డీవో మధులత, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొ న్నారు. అటవీ శాఖ, దేవాదాయ శాఖ, పంచాయతీ రాజ్, రోడ్లు, భవనాలు, గ్రామీణ నీటి సర ఫరా, విద్యుత్ శాఖ, డ్వామా శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఎంపీ శ్రీకష్ణ దేవరాయలు మాట్లా డుతూ 2014-19 కాలంలో పంచాయతీరాజ్ శాఖలో పనులకు సంబంధించిన నిధుల విడుదలపై నెలరోజుల్లోగా స్పష్టత వస్తుందన్నారు. కలెక్టర్ మాట్లా ఆర్వో ఎఫ్ఆర్ పట్టాలు పొందిన రైతులకు పీఎం కిసాన్ పథకం అందించడంలో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం

పజాశక్తి - అమరావతి

అమరావతి ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అభివృద్ధి కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీన్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రోగులకు సత్వర చికిత్స అందేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం అమరావతి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందు తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతి, పార్టీ మండల అధ్యక్షులు మల్లాది విష్ణు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - మాచర్ల

జనసేన పార్టీ ఆధ్వర్యంలో కట్టమూరి సతీష్ సహకారంతో మాచర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ డి వేణుబాబు, జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్ర ప్రసాదరావు శుక్ర వారం ప్రారంభించారు. ఇప్పటికే నెహ్రూనగర్‌లో నక్షత్రం ప్రసాద్‌రావు సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేయగా, ఎండ తీవ్రత దృష్ట్యా పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు, మాచర్ల పట్టణంలోని వాసవి లాడ్జి ముందు, రాయవరం జంక్షన్‌లో నూతన చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జనసేన నాయకులు తెలిపారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ వేణుబాబు

కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పులి హరి ప్రసాద్, బూసా రామాంజనేయులు, గుండెబోయిన సాంబశివరావు, గంధం మల్లయ్య, కృష్ణబాబు, షేక్ అబ్దుల్ షరీఫ్, లాలా, మదీనా, వెండి నాగ శేషయ్య, ఫరూక్, జనసైనికులు పాల్గొన్నారు.



ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న న్యాయవాదులు

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - వినుకొండ

న్యాయవాద సంఘం వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం (మాక్స్ విజన్ డాక్టర్ రామలింగారెడ్డి కంటి ఆసుపత్రి నరసరావుపేట వారి సౌజన్యంతో), కోనెక్ డయాగ్నోసిస్ వారి ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ ఆరోగ్య పరీక్షా కేంద్రాన్ని వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి ఎం మహతి ప్రారంభించారు. ఉచితంగా కంటిపరీక్షలు చేసి రాయితీపై కళ్ళజోళ్ళు, మెడిసిన్స్ ఇస్తారని తెలిపారు. ఉచిత డయాబెటిక్ ఆరోగ్య పరీక్షా కేంద్రంలో రక్త పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. న్యాయవాదులు ,న్యాయవాద గుమస్తాలు, కోర్టు సిబ్బంది, పోలీసులు, కక్షిదారులు అందరికి కంటి పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహిస్తారని న్యాయవాద సంఘం సభ్యులు తెలియచేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ నీలం శేఖర్ బాబు, ట్రెజ రర్ వరగాని శివశంకర బాబు, జి వెంకటేశ్వర్లు, కే చెన్న కేశవరెడ్డి, కె ఎస్ ఎన్ వి నాయుడు, ఎన్ రమణారావు,వి అమర్ బాబు, డి నాగరాజు, ఎం మల్లికార్జున్‌రెడ్డి, ఎన్.రామాంజనేయరెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు

ముగిసిన కార్మిక వారోత్సవాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి

సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి వి. విజయ్ కుమార్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఈనెల 1 నుండి 7 వరకు గల కార్మిక వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రైల్వే ఆటో యూనియన్ కార్మికులకు రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కార్మిక వారోత్సవాల సందర్భంగా సత్తెనపల్లి మండల న్యాయ సేవా సంస్థ మరియు కార్మిక శాఖ సంయుక్తంగా ఆటో యూనియన్ కార్మికులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారా లీగల్ వాలంటీర్ షేక్ ముబారక్ మాట్లాడుతూ కార్మికులు పని ప్రదేశాల్లో ఎటువంటి వివక్షకు గురి కాకుడదని, పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని కోరారు. ఇతర కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. కార్మిక శాఖ ఉద్యోగి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కార్మికశాఖ ఇచ్చే లేబర్ కార్డులు వల్ల ప్రయోజనాలు, ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ ఏ విధంగా వస్తుంది, కర్మాగార కార్మికులు తీసుకోవలసిన జాగ్రత్తలు, మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం ఏ విధంగా అందుతుంది మొదలైన విషయాల గురించి వివరించారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ షేక్ ఖాజావలి, రైల్వే ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పఠాన్ రౌఫ్ ఖాన్, ఇతర డ్రైవర్లు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వ పథకాలను అంగన్వాడీలకు వర్తింప చేయాలని యూనియన్ గౌరవాధ్యక్షులు పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. వేసవి సెలవులు ఇవ్వాలనీ, టిహెచ్‌ఆర్ అమలు చేయాలనీ, ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం పలు హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకి పలు హామీలను ఇచ్చి ఏడాది కావస్తున్నా..నేటికి వారికి హామీలను అమలు చేయక పోగా యాప్‌ల భారం, సమస్యల పరిష్కారం కాలేదు. వారు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సెంటర్‌కు చిన్నారులు అలస్యంగా వస్తే వారికి అన్నం కూడా పెట్టలేక పోతున్నామని అంగన్‌వాడీ లు వాపోతున్నారని చెప్పారు. మండలంలో ప్రధమ సెంటర్లు 88 ఉండి, నియోజక వర్గ (చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల) స్థాయిలో 267గా ఉన్నాయి. 534 మంది అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఉన్నారు. గర్భిణీలకు, బాలింతలకు సంబంధించి మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించి యాప్లో అప్లోడ్ చేయాలి. కొంత మందికి మొబైల్ అప్లోడ్ కాక అవస్థలు పడుతున్నారని తెలిపారు. అంగన్‌వాడీలకు వేతనాలు సకాలంలో అందక కుటుంబపోషణ భారంగా మారుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అంగన్యాలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

దేశ సేవకు యువత ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి

లెఫ్టినెంట్ కల్నల్ సుదర్శన్

ప్రజాశక్తి - పెదకాకాని

దేశ సేవకు యువత ఎప్పుడూ సిద్ధంగా ఉండాలని లెఫ్టినెంట్ కల్నల్ సుదర్శన్ అన్నారు. నంబూరు వివిఐటియులో ఎన్.సీ.సీ 10. ఏ బాలికల బెటాలియన్, గుంటూరు వార్షిక శిక్షణా శిబిరం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా 10(ఎ) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వి.ఎస్.సుదర్శన్ మాట్లాడుతూ యువత యుద్ధానికి అవసరమైనప్పుడు ప్రభుత్వం కోరిక మేరకు సాయం అందించాలని, తమదైన రంగాలలో రాణించి దేశభక్తిని చాటాలని కోరారు. సదస్సుకు సేనా మెడల్, విశిష్ట సేనా మెడల్ గ్రహీత మేజర్ జనరల్ (రిటైర్డ్) ప్రొ డా. ఎస్. ఎస్. దశాక, లెఫ్టినెంట్ కల్నల్ ఎస్.వి.ఎస్ సుదర్శన్ పాల్గొన్నారు. సదస్సులో ఎన్.సి.సి క్యాడెట్లకు మిలిటరీ శిక్షణలో భాగంగా డ్రిల్, మ్యాప్ రీడింగ్, వెపన్ ట్రైనింగ్‌పై శిక్షణ అందిస్తున్నామని, విద్యార్థులలో సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అంశాలకు అవగాహన కల్పిస్తున్నట్లు కల్నల్ సుదర్శన్ తెలిపారు. రిటైర్డ్ ఆర్మీ అధికారి మేజర్ జనరల్ డాక్టర్ దశాక మాట్లడుతూ విద్యార్థులు చేసే ప్రతిపనిలోను ముందు దేశం గురించి ఆలోచించాలని సూచించారు. ఎన్.సీ.సీలో చేరడం ద్వారా భవిష్యత్ మెరుగుగా ఉంటుందని తెలిపారు.





మాట్లాడుతున్న లెఫ్టినెంట్ కల్నల్ సుదర్శన్, పాల్గొన్న ఎన్‌సీసీ విద్యార్థినులు



అధికారులతో మాట్లాడుతున్న చైర్ పర్సన్

పురపాలక సంఘ కార్యాలయ తరలింపును పరిశీలించిన చైర్పర్సన్

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ కార్యాలయ నూతన భవన నిర్మాణాన్ని త్వరలో చేపట్టనున్న నేపథ్యంలో, మహాత్మా గాంధీ మున్సిపల్ మార్కెట్ కాంప్లెక్స్ లోకి కార్యాలయ విభాగాలు తరలింపు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ తాడిపోయిన రాధిక పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ బి శేషన్న, ఇన్చార్జి ఎంఈ తో మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ మార్కెట్ ప్రాంగణాన్ని ఆమె పరిశీలించారు. ఏ ఏ విభాగం ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై కమిషనర్ తో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఆమె వెంట రెవిన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సాంబశివరావు, వివిధ విభాగాల సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న ఎన్ఎస్ఎఫ్‌డిసి చైర్మన్ ప్రభాత్ త్యాగి

డ్వాక్రా సభ్యులతో సమావేశమైన ఎన్ఎస్ఎఫ్‌డిసి చైర్మన్ ప్రభాత్ త్యాగి

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని శేకూరుపాలెంలో డ్వాక్రా మహిళలతో నేషనల్ షెడ్యూల్ క్యాస్ట్ ఫైనాన్సింగ్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాత్ త్యాగి శుక్రవారం సమావేశమయ్యారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించి స్త్రీ నిధి ఋణ సహాయముతో డ్వాక్రా మహిళా సభ్యులు ఏర్పాటు చేసుకున్న యూనిట్లను పరిశీలించారు. సందర్శన వివరాలను వెలుగు ఎ పి ఎం శ్రీ లక్ష్మి తెలిపారు. ఎన్ ఎస్ ఎఫ్ డి సి ఆర్థిక ఋణ సహాయముతో స్త్రీ నిధి పథకం ద్వారా రుణాల పొందిన లబ్ధిదారులతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో సమావేశమై ముఖా ముఖిగా మాట్లాడారు. స్త్రీ నిధి మరియు ఇతర రుణాలు పొందిన మహిళలతో మాట్లాడిన ఆయన లోన్స్ పొందిన విధానం , పొందిన రుణాన్ని ఏ విధంగా తిరిగి కట్టుతున్నారు అనే విషయాలపై చర్చించారు. సభ్యులు కోరిన మేరకు ఎక్కువ మొత్తంలో రుణాలు మంజూరు చేయుట గురించి ఆయన సానుకూలంగా స్పందించారని తెలుగు ఏపీఎం శ్రీలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ కె రమేష్ , స్త్రీ నిధి జనరల్ మేనేజర్ శ్రీనివాస సిద్ధి , స్త్రీ నిధి ఎ జీ ఎం హర్ష వర్ధన్, ఎ టీ ఎం స్త్రీ నిధి మేనేజర్స్ ఆనందు , విజయకుమార్ , సాయిబాబు , సిసిలు , వి ఓ ఎ లు , పాల్గొన్నారు.

వడ్డేశ్వరంలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన పుసులూరి సుగుణాకర్, షేక్ శివకుమార్ అనే అనారోగ్య బాధితులు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అర్జీలు పెట్టుకొనగా స్పందించిన నారా లోకేష్ అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధులను మంజూరు చేయించారు. శుక్రవారం పుసులూరి సుగుణాకర్‌కు 68916 రూపాయలు, షేక్ శివకుమార్ కు 59003 రూపాయల చెక్కులను వడ్డేశ్వరం గ్రామ టిడిపి నాయకులు బాధితుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు, గ్రామ టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, వడ్డేశ్వరం అబ్రహం, షేక్ నాగూర్ వలి, కామినేని సాంబశివరావు, షేక్ ఇమాంస, కొడవటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న టిడిపి నాయకులు

నెలాఖరులోగా మహిళా మండలి భవనం ఆధునీకరణ పూర్తి కావాలి

ప్రజాశక్తి - తెనాలి

నెలాఖరులోగా పట్టణంలో మహిళా మండలి భవనం ఆధునీకరణ పనులను పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. స్థానిక కొత్తపేటలో నుంచి మహిళా మండలి భవనంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కమిషనర్ బి.శేషన్న, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంతో పనులపై సమీక్షించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కమిషనర్ను ఆదేశించారు. అలాగే పట్టణంలో కొత్తపేటలో శానిటేషన్ పరిశీలించి, మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. స్థానిక చినరావూరు ప్రాంతానికి చెందిన షేక్ ఇబ్రహీం కు చెక్క బల్ల రిక్షా పంపిణీ చేశారు. ఆయన వెంట కమిషనర్ బి.శేషన్న, ఇంచార్జ్ ఎంఈ ఆర్.శ్రీనివాస రావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న మంత్రి మనోహర్

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : డాక్టర్ త్రిమూర్తి

ప్రజాశక్తి - పెదకాకాని

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి డాక్టర్ ఈ త్రిమూర్తిఅన్నారు.మండల పరిధిలోని సిబార్ దంత వైద్య కళాశాలలో శుక్రవారం క్రీడా దినోత్సవం కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ త్రిమూర్తి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్య మిస్తున్న సిబార్ యజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి తోడ్పడతాయని అన్నారు. క్రీడలు క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవాటు చేస్తాయని తెలియజేశారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఓవరాల్ ఛాంపియన్షిప్ చివరి సంవత్సరం బీ.డి.ఎస్ విద్యార్థులు సాధించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ టి.కృష్ణమోహన్, స్టూడెంట్ ఎఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.ప్రణీత్, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటరమణారెడ్డి ఇతర ఉపాధ్యాయిని అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



గెలిచిన విద్యార్థినులకు ట్రోఫీ అందిస్తున్న డాక్టర్ త్రిమూర్తి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి పట్టణంలో అన్ని విద్యుత్ ఉపకేంద్రాలలో మరమ్మత్తులు కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎపిసిపిడిసిఎల్ డిఈఈ బోరుగడ్డ అశోక్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలో విద్యుత్తు లైన్లకు ఆనుకొని ఉన్న చెట్లు కొమ్ములను తొలగించడం కారణంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని అశోక్ కుమార్ కోరారు.



రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

రైతులను పరామర్శించిన సీపీఎం నాయకులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మంటల్లో కొలిపోయిన మొక్కజొన్న పంట రైతును సీపీఎం మండల నాయకులు శుక్రవారం పరామర్శించారు. స్థానిక హౌసింగ్ కాలనీ పక్కన, దేవాదాయ భూముల్లో సాగు చేసిన మొక్కజొన్న కొమ్ము గోపి, కొమ్ము శ్రీను, అక్రమ్, శెట్టి మహేష్ సాగు చేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు మంట పెట్టడంతో పంట అగ్ని ఆహుతైంది. ఈ విషయం తెలుసుకున్న సీపీఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, వై. బ్రహ్మేశ్వరరావు, బి. అమ్మిరెడ్డి రైతులను కలిసి వివరాలు సేకరించారు. రైతులు మాట్లాడుతూ పంట మొత్తం కాలిపోయి బూడిద అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి అంది వచ్చిన పంట కాలిపోయిందని అప్పుల ఎలాతీరుతాయని వారి బాధను వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధితులను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. ఎకరాకి పెట్టుబడి 35,000 చొప్పున 11 ఎకరాలకు మూడు లక్షల పైగా పెట్టుబడి పెట్టామని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులు వెరిఫికేషన్ చేయించుకోవాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

2025-26 సంవత్సరాలకు సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలు రైతులకు అందించనున్నదని అందుకు సంబంధించి రైతులు వెరిఫికేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఈ శిరీష శుక్రవారం తెలిపారు. మండలంలోని రైతులందరూ తమ తమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలలో వన్ బి లేదా పాస్ బుక్ మరియు ఆధార్ కార్డులతో వెళ్లి వెరిఫికేషన్ చేయించుకోవచ్చు అన్నారు. నేలలో లభ్యమయ్యే పోషకాలను బట్టి 25 శాతం రసాయనిక ఎరువులను తగ్గించుకొని డబ్బు ఆదాతో పాటు భూసారాన్ని రక్షించుకోవచ్చు అని ఆమె తెలిపారు. అన్ని గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీనివలన భూమి ఉదజని సూచిక పరిమాణం సేంద్రియ కర్బనం నత్రజని భాస్వరం పొటాషియం స్థాయి తెలుస్తుందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

157వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం చూస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 157 రోజులకు చేరుకున్నాయి. దీక్షలో సిహెచ్ . పిచ్చయ్య, ఎన్.సుబ్బారావు, ఎ.రామారావు, కె.అగ్గయ్య, ఎండి ఇస్మాయిల్ కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల పక్షము, పెట్టుబడిదారుల పక్షము తేల్చుకునే సమయం ఆసన్నమైందన్నారు, ప్రభుత్వ తీరు చూస్తుంటే కార్మికులకు న్యాయం చేసే పరిస్థితి కానరావడం లేద ని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు తీర్పుల ప్రకారం తమకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, వై.యహోషువ, ఎం.గురవయ్య, ఎం.డి.రహీం తుల్లా, వై.సాంబయ్య, టి.నాగేశ్వరరావు, వై.రమాదేవి, ఎం .శివ కుమార్, ఎ.విజయశ్రీ, ది.సువర్ణ కుమారి, ఎస్.కె ఇమాంబి, టి దుర్గారావు, ఈ సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్ నుంచి డిమోషన్

తాతా మోహన్‌రావును తహశీల్దార్‌గా పరిగణించాలి - సుప్రీంకోర్టు కీలక తీర్పు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో తహశీల్దార్‌గా పనిచేసి ఇటీవల డిప్యూటీ కలెక్టరుగా పదోన్నతి పొంది ప్రస్తుతం రాష్ట్ర ప్రొటోకాల్ డైరక్టరుగా పనిచేస్తున్న తాతా మోహనరావుకు సుప్రీంకోర్టులో చుక్కెదురు అయింది. మోహనరావును డిప్యూటీ కలెక్టర్ నుంచి తహశీల్దార్‌గా డి ప్రమోట్ చేస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఈ చర్యలు తీసుకున్నారు. గుంటూరులో తహశీల్దార్‌గా పనిచేస్తున్న సమయంలో ఆక్రమణలు తొలగించవద్దని 2013 డిసెంబరు 11 హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు అమలు చేయకుండా ఉల్లఘించి 2014లో ఆక్రమణలు తొలగించారు. దీంతో ప్రస్తుతం డిప్యూటీ కలెక్టరుగా పదోన్నతి పొందిన మోహనరావుకు రెండు నెలల జైలు శిక్ష విధిస్తూ ఇటీవల హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును మోహనరావు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా ఆ పిటిషన్‌ను విచారణ చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం హైకోర్టు ఆదేశాలు ఆమలు చేయనందుకు మోహనరావుకు తహశీల్దార్‌గా డిమోషన్ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెవెన్యూ శాఖలో ఈ ఆదేశాలు కలకలం రేపాయి.

డిఎస్‌సి అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డిఎస్.సి రిక్రూట్ మెంట్ పరీక్షలకు అర్హులైన పల్నాడు జిల్లాకు చెందిన ఎస్.సి, ఎస్.టి, బిసి, ఇబిసి కులాలకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత పల్నాడు జిల్లా అధికారి బి.శివ నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఆన్‌లైన్ లో ఉచిత శిక్షణకు టెట్ పరీక్షలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. అభ్యర్థుల యొక్క ఎంపిక విధానం టిటిసి మార్కుల ఆధారంగా జరుగుతుందన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ శిక్షణా నిర్వహించబడుతుందన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు 10వ తరగతి, టిటిసి, టెట్ మార్కుల లిస్టు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో ప్రకాష్ నగర్ రిక్షా సెంటర్ సమీపంలో తిలక్ స్కూల్ రోడ్డులో వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారిత కార్యాలయంలో లేదా 9441630075 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.



స్టేడియంను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

బిఆర్ స్టేడియం ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బీఆర్ స్టేడియం ప్రహరీ గోడ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మితోపాటు గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహమద్, జిఎంసి డిప్యూటీ మేయర్ సజీలా పాల్గొన్నారు. అనంతరం బీఆర్ స్టేడియంలోని వాకింగ్ ట్రాక్‌ను, స్టేడియంను పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి ముఖ్యమైన క్రీడా ప్రాంగణం బీఆర్ స్టేడియం అని, దాదాపు 18 ఎకరాల్లో విస్తరించి వుందని తెలిపారు. గతంలో ఈ క్రీడామైదానంలో జాతీయ స్థాయి క్రీడాకారులు తయారు చేయబడ్డారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఖేల్ ఇండియా నిధులు , సీఎస్ఆర్ నిధులు, శాప్ ద్వారా ఒక సమీకృతంగా డీపీఆర్ తయారు చేయడం జరిగిందన్నారు. పెండింగ్‌లో వున్న కాంప్లెక్సును అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. స్టేడియం స్థలాన్ని పరిరక్షించుకోవడానికి కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. దాదాపు రూ.1.60కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఖేలో ఇండియా ద్వారాగానీ, శాప్ ద్వారా గానీ పెద్ద ఎత్తున నిధులతో, స్థానిక పార్లమెంట్ సభ్యులు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి వర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో బీఆర్ స్టేడియంను అంతర్జాతీయ స్థాయి స్టేడియంగా తీర్చిదిద్దే విధంగా తయారు కృషి చేస్తామన్నారు. అన్ని వసతులతో పాటు స్కేటింగ్ , బ్యాడ్మింటన్, ఇండోర్ గేమ్స్ వుండే విధంగా, అలాగే క్రికెట్, ఫుట్‌బాల్, వాలీ బాల్ క్రీడలు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే విధంగా వంద కోట్లకు పైబడిన టార్గెట్‌తో రూపుదిద్దడం జరుగుతుందన్నారు.

కోర్టు కేసులపై నగర కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

విభాగాల వారీగా కోర్టు కేసుల పరిష్కారంపై ఈనెల 20వ తేదీ నాటికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గుంటూరు నగరపాలక సంస్థ విభాగాధిపతులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ తన ఛాంబర్‌లో కోర్ట్ కేసులపై విభాగాధిపతులు, సూపరింటె ండెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంస్థలు, వ్యక్తులు ఫైల్ చేసిన కోర్ట్ కేసుల్లో ఎక్కువ శాతం పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించినవే ఉన్నాయన్నారు. విభాగాధిపతులు కోర్ట్ కేసులపై ప్రతి రోజు విభాగం సూపరింటెండెంట్, సంబంధిత అధికారులతో సమీక్షించుకోవాలని, కేసుల్లో నగరపాలక సంస్థ నుండి తీసుకోవాల్సిన చర్యల్లో లోపం ఉంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిఎంఒహెచ్ డాక్టర్ అమతం, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, డిప్యూటీ సిటి ప్లానర్ సూరజ్ కుమార్, మేనేజర్ బాలాజీ బాషా, విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

మలినేని లక్ష్మయ్య కాలేజీలో మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి , ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, ఎస్పీ సతీష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత జూన్ మాసం నుండి మార్చి వరకు 30 జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాదాపు 150 కంపెనీల ద్వారా 1536 మందికి ఉద్యోగ కల్పన జరిగిందన్నారు. మలినేని కాలేజిలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలలో 48 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. విజయవాడ , గుంటూరు ప్రాంతాలతో పాటు హైదరాబాదు , బెంగుళూరు నగరాలకు కూడా ఈ జాబ్ మేళాలో ఎంపిక అయ్యే అభ్యర్థుల విధులు నిర్వహించాల్సి వుంటుందని తెలిపారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ , ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఆశయం మేరకు 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో పరిశ్రమలను తీసుకువస్తూనే ఇప్పటి వరకు దాదాపు 5 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 2,601 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఖాళీగా వుండకుండా ఉద్యోగాల్లో చేరి రాణించాలన్నారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారి సంజీవరావు, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు , పీడీ డీఆర్డీఏ విజయలక్ష్మీ, డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ దుర్గాబాయి , ప్రత్తిపాడు తహశీల్దార్ దరియావలి , మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ పెరుమాళ్ళ పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఇంటర్వ్యూలలో 1819 మంది నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొనగా 552 మంది ఉద్యోగాలు వచ్చాయి. ఉద్యోగాలు పొందిన వారికి ఎమ్మెల్యే చేతులమీదుగా నియామకపత్రాలు అందజేశారు.



ఉద్యోగాలు సాధించి నియామక పత్రాలు పొందినవారితో ఎమ్మెల్యే రామాంజనేయులు, తదితరులు

బదిలీ నిబంధనలను సవరించాలని 12న యుటిఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయ బదిలీలలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధంగా పాఠశాలల పునఃనిర్మాణ చట్టంలో ఉన్న నిబంధనలు సవరించాలని కోరుతూ ఈనెల 12న డిఇఒ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ తెలిపారు. నిబంధనలు సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ డిఆర్ఒకు ధర్నా నోటీసు అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్ని బలోపేతం చేసే విధంగా, ఉన్నత పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయుల కేటాయింపు జరిగేలా బదిలీ నిబంధనలు ఉండాలని కోరారు. ప్రతీ ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లను ఇవ్వాలని, ప్రాథమిక పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతులు ఉండాలని, ఉపాధ్యాయుడు విద్యార్థుల నిష్పత్తి 1:20 మాత్రమే ఉండాలని, హైస్కూల్స్‌లో 45 మంది విద్యార్థులకు ఒక సెక్షన్ ఇవ్వాలని, అన్ని పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగించాలని, అప్పర్ ప్రైమరీ పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలని, ఉర్దూ పోస్టులను కొనసాగించాలని, ప్రమోషన్లు, బదిలీలు వేర్వేరుగా నిర్వహించాలని, ప్రమోషన్లు, బదిలీలు మాన్యువల్ కౌన్సిలింగ్‌లో జరపాలని, మున్సిపల్ హై స్కూల్స్ లోని పోస్టుల్ని అప్‌గ్రేడ్ చేసి, మున్సిపల్ టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన నోటీసు అందచేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా కార్యదర్శులు ఎం.గోవిందు, కె.రంగారావు, ఎం.కోటిరెడ్డి పాల్గొన్నారు.



గుంటూరులో డిఆర్ఒకు నోటీసు అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రభుత్వ పాఠశాలల పునః వ్యవస్థీకరణ, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు తదితర సమస్యల పరిష్కారానికై రాష్ట్ర వ్యాప్తంగా 12 న జిల్లా విద్యాశాఖ కార్యాలయాల వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస రెడ్డి, ఎం.మోహనరావులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని, ధర్నా నోటీసును కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పునఃవ్యవస్థీకరణ ప్రక్రియతో పాటు



పల్నాడు కలెక్టరేట్‌లో అధికారులకు నోటీసు అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎటువంటి స్పష్టమైన జీఓలు లేకుండానే జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ఉపాధ్యాయ వర్గాలలో తీవ్ర ఆందోళన కలిగిస్తుందన్నారు. ఉపాధ్యాయ సమస్యలతో పాటు ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడం, ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్యను పెంచడం, మెరుగైన బోధన విధానాలకు యుటిఎఫ్ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం అంటే ప్రత్యక్షంగా , పరోక్షంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడమేనన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.తిరుపతి స్వామి, ఎన్.సుందరరావు, ఎల్. పూర్ణ చంద్రరావు, వై.శ్రీనివాసరావు, టి.నాగరాజు, కె.సుందరరాజు తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్ఒలతో ప్రభుత్వం చర్చలు జరపాలి

ప్రజాశక్తి-గుంటూరు

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం కొనసాగుతుంది. తెలంగాణ నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నక్కా సూర్యకుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి.ప్రవళిక, వైస్ ప్రెసిడెంట్ టి.వనజ మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఇప్పటికైనా స్పందించి సంఘ నాయకులతో చర్చించి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. వేతన సవరణ అంశం కానీ, పెండింగ్ బకాయిలు వంటి డిమాండ్లు గొంతెమ్మ కోర్కెలు కావని అన్నారు. 6 సంవత్సరాలుగా ఒక్క రూపాయి వేతనం పెరగకపోగా రెండు సంవత్సరాలుగా ఉన్న బకాయిల కోసం ఇలా సమ్మె రూపంలో ప్రభుత్వానికి సిహెచ్ఒలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ స్టాఫ్ కమిటీ అధ్యక్షులు స్వచ్ఛంద ప్రసాద్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్‌కి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఏపీ ఎమ్‌సిపి కో ఆర్డినేటర్ దీక్షిత, జిల్లా జనరల్ సెక్రటరీ పల్లపాటి లింగరాజు, జిల్లా నాయకులు జ్యోత్స్న, జిల్లా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



సమ్మె శిబిరంలో నిరసన తెలియజేస్తున్న సిహెచ్ఒలు